నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
శనివారం | ఏప్రిల్ 20 , 2024 | www.navatelangana.com

24న మధుమేహ వ్యాధికి ఉచిత మందు పంపిణీ

నవతెలంగాణ -మిర్యాలగూడ

ఈ నెల 24న మధుమేహ వ్యాధికి ఉచిత మందు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బోధిధర్మ ఆయుర్వేదిక వైద్య పీఠం వ్యవస్థాపకులు పండిట్ శ్రీనివాస్ గురూజీ తెలిపారు శుక్రవారం స్థానికంగా సీనియర్ జర్నలిస్టు ఖాజా హామీద్దీన్ తో కలిసి కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధుమేహ (షుగర్) వ్యాధితో బాధపడే వారికి ఉచితంగా వైద్యం చేసేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిపారు. వీర రాఘువన్ వర్ధంతి రోజున ఉచిత ముందు పంపినీ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. మిర్యాలగూడలో బుధ, గురు, శుక్రవారాల్లో మందు పంపిణీ చేయబడుతుందని, హైదరాబాదులో తన కార్యాలయంలో శని, ఆది, సోమవారాల్లో మందు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. తన వైద్యానికి సహకారం అందించిన జన మైత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ చేతుల మీదుగా ఈ మందు పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మధుమేహ వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శివలింగం రాము తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లపై ప్రభుత్వం దృష్టి సారించాలి

జాజుల లింగంగౌడ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

సంక్షేమ హాస్టళ్ల గురుకులాల్లో నిబంధనలు అమలవుతున్నాయో లేదోనని ప్రభుత్వం దృష్టి సారించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టల్ లో కలుషిత ఆహారం తిని విద్యార్థి మరణించిన ఘటన మరవకముందే సూర్యాపేట జిల్లాలోని హుజూర్నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల మండలంలోని చిల్లేపల్లి పరిధిలో గల బీసీ బాలికల గురుకుల పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థులు అస్వస్థతకు గురి కావడం చాలా బాధాకరం అన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం అత్తెసరు సరుకులతో ఆహారాన్ని వండి పెడుతూ విద్యార్థుల పర్యవేక్షణను గాలికి వదిలేయడం వల్లే అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఎప్పటికప్పుడు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ నాణ్యత ప్రమాణాలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటే ఇలాంటి సంఘటనలు సంభవించేవి కావని తెలిపారు.

అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

- రూ.16 లక్షలా 24 వేల విలువ గల 20 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు



నవతెలంగాణ -నల్లగొండ టౌన్

తాళం వేసి ఉన్న ఇండ్లనే టార్గెట్ చేస్తూ వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుని వివరాలు వెల్లడించారు. విజయవాడ బొంబాయి కాలానికి చెందిన దేవరకొండ రాంబాబు,గతంలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో దొంగతనం చేసి జై లు జీవితం గడిపి ఈ సంవత్సరం జనవరి చివరి వారంలో విడుదలయ్యాడు. ఈ నెల 10న మిర్యాలగూడ-1 టౌన్ పరిదిలో శ్రీ మౌర చంద్ర శేఖర్ తన కుటుంబ సభ్యులతో ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లిన సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి 50 వేల రూపాయలు తొంగిలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు నేర పరిశోదనలో భాగంగా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా పెట్టి శుక్రవారం ఎస్సై రవి కుమార్ తన సిబ్బందితో ఈదులగుడ చౌరస్తా వద్ద వాహన తనిఖీ చేస్తుండగా రాంబాబు అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకొని విచారించారు. మౌర చంద్ర శేఖర్ ఇంట్లో తాను చేసిన దొంగతనంతో పాటు జనవరి 30న మిర్యాలగూడ లోని కృష్ణ కాలనీ, ఫిబ్రవరి 9న గుడివాడలోని సత్యనారాయణ పురం సాయిరామ్ అపార్ట్మెంట్స్ , 18న బాపులపాడు గ్రామంలో తాళం వేసిన ఇల్లు, 26 న తుంగపహాడ్ గ్రా. మిర్యాలగూడ మండలంలో తాళంవేసిన ఇల్లు, 26 న కల్వకుర్తి మండలం విద్యానగర్‌లో తాళం వేసిన ఇల్లు, 29 న మిర్యాలగూడ పట్టణంలోని తాళ్లగడ్డ వద్ద తాళం వేసిన ఇల్లు, మార్చ్ 9 న విద్యానగర్ కాలనీ, మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు. తాథం వేసిన ఇండ్లలో చోరీకి పాల్పడినట్టు విచారణలో తేలింది. ఇతని వద్ద నుంచి సుమారు 16 లక్షలా 24 వేల విలువ గల 20 తులాల 3 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసును మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు అధ్వర్యంలో ఇన్స్ పెక్టర్ సుధాకర్, యస్.ఐ రవి కుమార్ ,ఫింగర్ ప్రింట్స్ ఏ ఎస్ ఐ శివ, కానిస్టేబుళ్లు వెంకటేశ్వర్లు, శ్రీను, నాగరాజు, మధు, లను జిల్లా ఎస్పి అభినందించారు.

దొంగతనాల నియంత్రణ చర్యలపై ప్రత్యేక బృందాలు ఏర్పాటు: ఎస్పీ చందనాదీప్తి

జిల్లాలో దొంగలను పట్టుకునటకు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప ప్రత్యేక బృందాలను ఏర్పటు చేసి అన్ని ప్రాంతాలలో నిఘా పెట్టి నియంత్రణ చర్యలు చేపట్టామని జిల్లా ఎస్పీ చందనా దీప్తి అన్నారు. జిల్లా ప్రజలు కూడా ఈ విషయంలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ప్రజలు వారి ఇంటి పరిసరాల్లో, కాలనీల్లో,షాపులలో సిసిటివి కెమెరాలు అమర్చుకావాలని ఏదైనా సంఘటన జరిగిన వెంటనే సంబంధిత వ్యక్తుల కదలిక పై తగు చర్యలు తీసుకునుటకు వీటి ప్రాముఖ్యత చాలా అవసరం ఉంటుందని అన్నారు.కాబట్టి ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాల్లో కాలనీల్లో,షాపులలో ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. సంబంధిత జైలు నుండి విడుదల అయిన నిందితుల పైన (జైల్ రీలిజింగ్ మానిటరీ సిస్టమ్) ద్వారా ప్రతీ నేరస్తుని కదలికల పై నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు.ఎవరైన అనుమానిత వ్యక్తులు తమ పరిసరాలలో కనిపిస్తే డయల్ 100 గానీ సంబంధిత పోలీసు స్టేషన్ ఫిర్యాదు ఇవ్వాలని పేర్కొన్నారు.

బ్యాలెట్ ఫారం- 12ను 22లోగా విధిగా అందివ్వాలి

- పోస్టల్ బ్యాలెట్ కు ఇదే చివరి అవకాశం
- కలెక్టర్ హరిచందన దాసరి





నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు, అత్యవసర సేవలు అందించే శాఖల ఉద్యోగులందరికీ ఫారం- 12 అందినట్లు సంబంధిత శాఖల అధికారులు ధ్రువీకరణ ఇవ్వాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని నల్గొండ పార్లమెంటరీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఛాంబర్ లో పోస్టల్ బ్యాలెట్ విషయమై జిల్లా అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆయా శాఖల ద్వారా ఎంత మంది ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ కోసం ఫారం- 12 జారీ చేసింది ,ఎంతమంది తిరిగి ఇచ్చింది డిక్లరేషన్ ఇవ్వాలని ఆదేశించారు. ఏ ఉద్యోగి తనకు పోస్టల్ బ్యాలెట్ రాలేదని ఫిర్యాదు చేయకూడదని, ఒకవేళ అలాంటి ఫిర్యాదులు వస్తే సంబంధిత శాఖ అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోమవారం చివరి రోజని తెలిపారు.

ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు

ఎన్నికల విధులకు నియమించబడి శిక్షణ తరగతులకు హాజరుకాని ఉద్యోగులకు షో కాజ్ నోటీసులు జారీ చేసినట్లు ,ఎన్నికల విధుల నుండి మినహాయింపు పొందని వారందరూ ఈనెల 23 న సంబంధిత ఏఆర్ఓ స్థాయిలో నిర్వహించే రెమిడీయల్ శిక్షణా తరగతులకు హాజరుకావాలని, లేనట్లయితే వారిని సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు.అనంతరం నోడల్ అధికారులతో సమీక్షిస్తూ ఆయా అంశాల వారీగా తగు సూచనలను జారీ చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా రెవిన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వ్యయ పరిశీలకునికి స్వాగతం పలికిన కలెక్టర్

లోక సభ ఎన్నికల వ్యయ పరిశీలకులుగా జిల్లాకు నియమించబడిన ఐఆర్ఎస్ అధికారి కళ్యాణ్ కుమార్ దాస్ శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి రాగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, నల్గొండ పార్లమెంటరీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరి చందన తన చాంబర్లో పుష్పగుచ్ఛాన్ని అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె గురువారం ప్రారంభమైన లోకసభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను, వివిధ రకాల ఫారాలు, డిపాజిట్, తదిత అంశాలపై చర్చించారు.అంతకుముందు రిటర్నింగ్ అధికారి చాంబర్లో ఎన్నికల పరిశీలకులు రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్, డిప్యూటీఆర్ఓ నటరాజ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రవికుమార్, డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మితో నామినేషన్ల కార్యక్రమాన్ని పరిశీలించారు. అంతేకాక వివిధ రకాల ఫారాలు, రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి రాజశేఖర్ ఉన్నారు.

భువనగిరికి తరలిన సీపీఐ(ఎం) శ్రేణులు

నవతెలంగాణ -నకిరేకల్

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్ నామినేషన్ కార్యక్రమానికి నకిరేకల్ నియోజకవర్గ కేంద్రం నుండి సీపీఐ(ఎం) శ్రేణులు శుక్రవారం భువనగిరికి బయలుదేరారు ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల జెండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, పట్టణ కార్యదర్శి వంటే పాక వెంకటేశ్వర్లు, నాయకులు చెన్నబోయిన నాగమణి, సాకుంట్ల నరసింహ, జి బుజ్జి రాములు, పన్నాల శశికళ, ఏర్పుల రాజేశ్వర్, ఒంటెపాక కృష్ణ, వంటిపాక జమదగ్ని, ఆదిమల్ల





సుధీర్, గురిజ స్వరూప తదితరులు ఉన్నారు.

నార్కట్ పల్లి : ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గంలో భువనగిరి గడ్డ పైన ఈసారి ఎర్ర జెండా ఎగరవేయడం ఖాయం అని భువనగిరి అంటేనే కమ్యూనిస్టుల అడ్డ అనివైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి అన్నారు. శుక్రవారం భువనగిరిలో జరిగిన సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ నామినేషన్ కార్యక్రమానికి మండల పరిధిలోని మండలం ఎల్లారెడ్డి గూడెం నుంచి భువనగిరికి బయలు దేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరికి కమ్యూనిస్టులు పరిపాలించిన చరిత్ర ఉంద ని అన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి దండు నాగరాజు మండల కమిటీ సభ్యులు దండు రవి అంతటి సత్యనారాయణ, దండు శంకర్, శ్రీను మాడగొని సైదులు, శంకర్, రవి, యాదయ్య, పోకల వెంకయ్య, బొల్లెద్దు సైదులు రాజశేఖర్ రెడ్డి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

- డీఆర్‌డీఏ పీడీ నాగరాజు



నవతెలంగాణ -కేతపల్లి

గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీఏ పీడీ టి. నాగిరెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంచినీటి సరఫరా ,ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఆదర్శ పాఠశాలలు, విద్యార్థులకు యూనిఫామ్ వంటి వాటిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని చెప్పారు. దానిని కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు వేగవంతం చేసి రైతులకు మద్దతు ధర కల్పించేందుకు కృషి చేయాలని చెప్పారు.ఈ ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావు , డీఎల్పీఓ వెంకటేశ్వర్లు కేతుపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు ఏఈ మౌనిక పిఆర్ శ్రీనివాస్ ఎంఈఓ నాగయ్య ఏపీఎం యాదమ్మ మీద గ్రామాల పంచాయతీ సెక్రటరీలు ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

రెండవ రోజు నాలుగు నామినేషన్లు



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

లోకసభ ఎన్నికల నామినేషన్లలో భాగంగా రెండవ రోజైన శుక్రవారం నల్గొండ పార్లమెంటు నియోజకవర్గానికి 4 నామినేషన్లు దాఖలయ్యాయి. స్వతంత్ర అభ్యర్థిగా బండారు నాగరాజు ఒక సెట్ నామినేషన్ దాఖలు చేయగా, ధర్మ సమాజ్ పార్టీ తరపున తలారి రాంబాబు ఒక సెట్ నామినేషన్ ను దాఖలు చేశారు. మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్) పార్టీ తరపున వసుకుల మట్టయ్య ఒక సెట్ నామినేషన్ ను దాఖలు చేయగా, కిన్నెర యాదయ్య స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ ను దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందనకు వీరు నామినేషన్ పత్రాలను సమర్పించారు.



కాంగ్రెస్‌లో చేరిన జెడ్పీటీసీ

నవతెలంగాణ-మర్రిగూడ

మండల జెడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి శుక్రవారం మునుగోడు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సమక్షంలో దాదాపు 200 మంది తన ముఖ్య అనుచరులతో బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్,కాంగ్రెస్ మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



రూ.లక్షా30వేలు జప్తు

నవ తెలంగాణ-నార్కట్ పల్లి

పార్లమెంట్ జనరల్ ఎలక్షన్ 2024 ఎలక్షన్స్ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో నార్కట్ పల్లి ఎస్ఐ నర్రా అంతీ రెడ్డి వారి సిబ్బంది వాహనాలను తనిఖీ చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఒక వ్యక్తివద్ద నుండి రూ:1,30 వేల రూపాయలు దొరకగా,ఆ డబ్బులకు ఎలాంటి ఆధారాలు చూపనందున డబ్బులు జప్తు చేసినట్లు పేర్కొన్నారు.

ఘనంగా రథోత్సవం

నవతెలంగాణ- చండూరు

మండలంలోని చామలపల్లి గ్రామంలో శ్రీ రామ నవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీ సీతా రామచంద్ర స్వామి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దేవాలయం కమిటీఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చుట్టుపక్క గ్రామాల ప్రజలు,భక్తులు, కమిటీ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ చేనేత సెల్ జిల్లా కన్వీనర్‌గా శ్రీనివాస్ కో-కన్వీనర్‌గా శ్రీధర్

నవతెలంగాణ - చండూరు

బీజేపీ నల్లగొండ జిల్లా చేనేత సెల్ జిల్లా కన్వీనర్ గా గట్టుప్పల గ్రామనికి చెందిన వర్కాల శ్రీనివాస్ ని,కో-కన్వీనర్ గా చర్లపల్లి గ్రామానికి చెందిన కటకం శ్రీధర్ ని నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వార్షిత్ రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత కార్మికుల సమస్యలపై పోరాడి ..చెనేత కార్మికుల సమస్యలను పరిష్కరించడం లో ముందు ఉండి, బీజేపీ పార్టీ ని బలోపేతం కృషి చేస్తానని తెలిపారు. నియామక పత్రాన్ని అందజేసిన వారిలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ,మాదగాని శ్రీనివాస్ గౌడ్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహ రెడ్డి,చేనేత సెల్ రాష్ట్ర కో-కన్వీనర్ మిర్యాల వెంకటేశం ,నల్లగొండ పార్లమెంట్ జిల్లా కో-కన్వీనర్ పిల్లి రామరాజు యాదవ్ ఉన్నారు.

రాష్ట్రస్థాయి కవి సమ్మేళనానికి మద్దోజు సుధీర్ బాబు కవిత ఎంపిక

నవతెలంగాణ -చండూరు

చండూరు సాహితీ మేఖల సభ్యులు, తెలుగు భాషోపాధ్యాయుడు మద్దోజు సుధీర్ బాబు రాష్ట్రస్థాయి కవి సమ్మేళనానికి ఎంపికయ్యారు. తెలంగాణ కవుల సంఘం, కళాసూర్య కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈనెల 21న రవీంద్రభారతిలో నిర్వహించే రాష్ట్రస్థాయి కవి సమ్మేళనానికి సుధీర్ బాబు రచించిన 'ధర్మగంట' అనే కవిత ఎంపికయింది. కవిత చదివి వినిపించడానికి సంస్థల నిర్వాహకులు సుతారపు వెంకటరమణ, అనుముల ప్రభాకరాచారి ల నుండి ఆహ్వానం అందింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ,ప్రముఖ సాహితీవేత్తలు కొలకలూరి ఇనాక్, సుధామ, విహారి, గిరిజా మనోహర్ బాబు హాజరుకానున్నారు.



చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు నల్లేరు మీద నడక

- నకిరేకల్ నియోజకవర్గంలో లక్ష ఓట్ల మెజార్టీ ఖాయం
- ఎమ్మెల్యే వేముల వీరేశం



నార్కట్ పల్లి

నవతెలంగాణ -నార్కట్ పల్లి

ప్రస్తుతం జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు నల్లేరు మీద నడకేనని నకిరేకల్ నియోజకవర్గంలో లక్ష మెజార్టీ ఇస్తామని ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీకి క్యాడర్ లేదని మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థికి నాలుగువేల ఓట్లు వచ్చాయని, తెలంగాణ ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన తీర్పుతో ఇప్పట్లో బిఆర్ఎస్ కోలుకోదని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో కార్యకర్తలు పనిచేసిన తీరుకు రెట్టింపుగా పనిచేసి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు ప్రభుత్వ గ్యారంటీ స్కీములను గడపగడపకు తీసుకెళ్లి కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు వెంకటరమణ, ఆ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య, మాజీ జెడ్పిటిసి అలుగుబెల్లి రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ పాశం శ్రీనివాస్ రెడ్డి, కొంపెల్లి సైదులు, మాజీ సర్పంచులు మాదాసు చంద్రశేఖర్, సిద్ధగోని స్వామి గౌడ్, దూదిమెట్ల స్రవంతి, బింగి కొండయ్య, నాయకులు స ట్టు సత్తయ్య, బండ సాగర్ రెడ్డి, బండ అమృత రెడ్డి, వడ్డే భూపాల్ రెడ్డి, అయిత రాజు యాదయ్య, రామ్ రెడ్డి, అలుగుబెల్లి వివేకానంద రెడ్డి, బింగి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల టౌన్: భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. పట్టణంలో శుక్రవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించడంతో రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. 10 ఏండ్లలో నరేంద్ర మోడీ ప్రభుత్వం భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేయలేదన్నారు. బీఆర్ఎస్ రాష్ట్రంలో మాటలు మాత్రమే చెప్పడం జరుగుతుందని బీర్ఎస్ రాబోయే రోజుల్లో ఖాళీ అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ వెంకట్ రమణారెడ్డి మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు ,మండల పట్టణ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,జడల చిన్న మల్లయ్య, కందిమల్ల శిశుపాల్ రెడ్డి, నర్రా మోహన్ రెడ్డి,కాట%శీ% వెంకటేష్, కంచర్ల వెంకటరెడ్డి,ఎద్దులపురి కృష్ణ, ఏర్పుల పరమేష్,దేశబోయిన మల్లమ్మ,బెల్లి సత్తయ్య,ఎండీ ఇబ్రహీం, వివిధ గ్రామాల అధ్యక్షులు ,కార్యదర్శులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కంపు కొడుతున్న వీఐపీ శివాలయం పుష్కరఘాట్

- వ్యర్థాలతో దుర్వాసన వెదజల్లుతున్న ఘాట్
- శుభ్రం చేయాలని భక్తుల వేడుకోలు



నవతెలంగాణ:నల్లగొండడెస్క్

నాగార్జునసాగర్ నందికొండ పైలాన్ కాలనీలోని శివాలయం సమీపంలో పుష్కర్ ఘాట్ పుణ్య స్నానాలు చేయడానికి పూజలు నిర్వహించడానికి ఎంతో అనువుగా ఉంటుంది.పండగలు,పిండ ప్రదానం కు విఐపి శివాలయం పుష్కరఘాట్ ఎంతో అనువుగా ఉంటుంది. దానితో ఎక్కడినుండో సూదురా ప్రాంతాలనుండి ఘాట్ కు వస్తుంటారు.అలాంటి పుష్కర ఘాట్ వ్యర్థాలతో కంపు కొడుతుంది.గతంలో డ్యామ్ లోకి నీటిని రివర్స్ బుల్ పంపింగ్ చేయుటకు టెల్ పాయింట్ బ్యాక్ వాటర్ నిలువ ఉండేది గత నాలుగైదు రోజులుగా బ్యాక్ వాటర్ మొత్తం దిగువకు విడుదల చేయడంతో పుష్కర ఘాట్ లో నీటి నిలువ లేకుండా పోవడంతో వదిలేసిన వ్యర్థాలు కంపు కొడుతున్నాయి. దీనితో నిత్యం శివాలయంలో పూజలు చేసి భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నారు.నీరు నిలువ ఉన్నపుడు శుభ్రం చేయుటకు అనువుగా ఉండదు నీరు నిల్వ లేనప్పుడు కూడా ఈ పుష్కర ఘాటులో ఉండే వ్యర్థాలను మున్సిపల్ అధికారులు పరిశుభ్రం చేయాలని స్థానికులు కోరుకుంటున్నారు. వ్యర్థాలు పుష్కర్ ఘాట్లో పేరుకుపోయి దుర్వాసనను వెదజల్లుతుండటంతోఇక్కడ నిత్యం స్నానాలు చేయడానికి వచ్చే భక్తులకి ఈ వ్యర్థాలతో ప్రమాదాలకి గురైతున్నారు.మున్సిపల్ అధికారులు స్పందించి పుష్కర్ ఘాట్ ను పరిశుభ్రం చేయాలని భక్తులు కోరుతున్నారు.

చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రచారం

నవతెలంగాణ -శాలిగౌరారం

మండలంలోని పావురాల గూడెంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆంజనేయస్వామి గుళ్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. తుంగతుర్తి నియోజకవర్గం లోని తన స్వగ్రామమైన శాలిగౌరారం నుండి ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆ పార్టీ నాయకులు, అభిమానులు స్వాగతం పలికారు.



రోడ్డుపై కుప్పకూలిన పీఏసీఎస్ ధాన్యం బస్తాలు

నవతెలంగాణ- నార్కట్‌పల్లి

పీఏసీఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి చిట్యాల రైస్ మిల్లులకు తరలిస్తున్న వరి ధాన్యం బస్తాలు శుక్రవారం మండల కేంద్రంలో కుప్పకూలి రోడ్డుపై చెల్లాచెదరుగా పడిన సంఘటన చోటుచేసుకుంది. నార్కట్ పల్లి పీఏసీఎస్ కొనుగోలు కేంద్రంలో రైతుల నుంచి కొనుగోలు చేసి లారీలో ఎక్కించిన బస్తాలను సరైన పద్ధతిలో తళ్లతో కట్టకపోవడంతో బస్తాల లాట్ కుప్పకూలిపోయింది. అటు నుంచి వెళుతున్న తహసిల్దార్ ఎల్ . వెంకటేశ్వరరావు గమనించి పీఏసీఎస్ వారికి సమాచారం ఇచ్చి ధాన్యాన్ని లారీలోకి ఎక్కించి తరలించారు.



నవతెలంగాణ
2
సూర్యాపేట
శనివారం | ఏప్రిల్ 20, 2024 | www.navatelangana.com

పశువుల కొవ్వు నుండి నూనె తయారీ

- విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-కోదాడరూరల్

పశువుల కొవ్వు నుండి నూనెను తయారి చేస్తున్న విషయం గుట్టు రట్టైంది.పట్టణంలో ఈ విషయం కలకలం సృష్టిస్తుంది.పశువుల కొవ్వు నుండి నూనె తయారు చేసి విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదైన సంఘటన గురువారం చోటు చేసుకుంది.టౌన్ సీఐ రాము తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణపరిధిలోని సాలార్జంగ్ పేట నందు మటన్ సెంటర్ నడిపే షేక్ యాదుల్ తండ్రి అబ్బుమియా పశువుల కొవ్వు నుండి తయారు చేసిన నూనెను గుర్తు తెలియని హైదరాబాద్ వారికి అమ్మేందుకు గాను స్టాక్ పెట్టుకున్నట్లుగా నమ్మదగిన సమాచారం రాగా టౌన్ సీఐ సిబ్బందితో వెళ్ళి సాలార్జంగ్ పేటలోని అతడి ఇంటి నుండి 45 లీటర్ల నూనెను (కొవ్వు నూనె) స్వాధీనం చేటకుని నిందితుడైన షేక్‌యాదుల్‌ను అరెస్టు చేశారు.ఈ పశువుల మాంసపు కొవ్వుల నుండి తయారు చేసిన నూనె వల్ల ప్రజల ఆరోగ్యాలకు హానికరం అని తెలిసి, గవర్నమెంట్ వారిని మోసం చేస్తున్న షేక్‌యాదుల్‌పై చీటింగ్, ఆహారపు కల్తీ చట్టాల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ

- మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని తమ్మర బండపాలెం, నల్లబండగూడెం, రెడ్లకుంట ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ధాన్యాన్ని అరబెట్టి , నాణ్యతా ప్రమాణాలు ప్రకారం తీసుకురావాలని తెలిపారు. కొనుగోలు నిర్వాహకులకు ధాన్యాన్ని వెంటనే ఎగుమతి చేయాలని, ట్యాబ్ ఎంట్రీ తొందరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాధికారి పాలెం రజిని, వ్యవసాయ విస్తరణ అధికారులు అఫ్రిన్, ఝాన్సీ, కొనుగోలునిర్వాహకులు పాల్గొన్నారు.



ప్రజాగొంతుక జహంగీర్‌ను గెలిపించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండడెస్క్



నిరంతరం ప్రజాసమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్న ప్రజల మధ్య ఉంటూ ప్రశ్నించే ప్రజాగొంతుక, సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి. జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం అర్వపల్లి మండలకేంద్రం నుండి సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ నామినేషన్ కార్యక్రమానికి భారీగా తరలివెళ్లారు.ఈ సందర్భంగా ఆయన పార్టీ జెండా ఊపి వాహనర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండి జహంగీర్35 ఏండ్లుగా కమ్యూనిస్టు పార్టీలో పని చేస్తూ ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ తాగు,సాగునీరు, మూసీనదిని ప్రక్షాళన చేయాలని అనేక ఉద్యమాలు, పాదయాత్రలు నిర్వహించారన్నారు.నీతి, నిజాయితీతో కూడిన రాజకీయాలు చేస్తూ ప్రజా పోరాటాలే తన దినచర్యగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్న వ్యక్తి అన్నారు. భువనగిరి గడ్డ కమ్యూనిస్టుల అడ్డా అని కమ్యూనిస్టులు నడయాడిన ఈ గడ్డలో వారి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ప్రజా నాయకునిగా ప్రజల మన్ననలు పొందిన గొప్ప వ్యక్తి అన్నారు. పార్టీ పోరాటాల ఫలితంగా పేదలకు భూములు,ఇండ్ల స్థలాలు సాధించి పెట్టారన్నారు.మోడీ ప్రభుత్వం దేశంలో దేశ సంపదని ఉన్నతవర్గాలకు దోచిపెడుతూ అంబాని,ఆధానిలకు ప్రభుత్వరంగ సంస్థల్ని అమ్ముతున్నారని తెలిపారు.ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అహర్నిశలు పనిచేస్తున్న జహంగీర్‌ను సుత్తికొడవల నక్షత్రం గుర్తుకు ఓటేసి రాజకీయాలకతీతంగా అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులుకోట రమేశ్,సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, మండల కార్యదర్శివజ్జా శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు దండా వెంకటిరెడ్డి, ఎల్గూరి గోవింద్, ధనియాకుల శ్రీకాంత్, వీరబోయినరవి, నాయకులు మడ్డి అంజిబాబు, వల్లపుదాసు సాయి కుమార్, ఎల్లాంల అవిలయ్యశిగ వెంకన్న, నిమ్మనగూటి అబ్బులు, సిగరవికుమార్, వీరస్వామి, కొప్పోజు సరోజ, అంజయ్యతదితరులు పాల్గొన్నారు.

కృష్ణా టెయిల్‌పాండు నీటి విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యం

- నల్లగొండ జిల్లాను ఏడారిగా మార్చే ప్రయత్నం
- ప్రభుత్వం స్పందించకపోతే మరో ప్రజా ఉద్యమం తప్పదు
- మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

నదీ జలాలు, సాగు,తాగు నీటి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ వ్యవహారం అని మాజీ మంత్రి, శాసన సభ్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు.శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.పదేండ్లుగా నిండుగా ఉంటూ నల్లగొండ జిల్లా తాగు, సాగు, విద్యుత్ అవసరాలను తీర్చే



టెయిల్‌పాండ్ చోరీకి గురైందన్నారు. అనుమతులు లేకుండా టెయిల్‌పాండు నీటిని ఆంధ్రా ప్రభుత్వం చోరీ చేస్తే ముఖ్యమంత్రికి జిల్లా మంత్రులకు, ఎమ్మెల్యేలకు సోయేలేదన్నారు.ప్రభుత్వం సోయిలేని తనంతో 2014 పరిస్థితులు పునరావృతమయ్యే ప్రమాదం పొంచి ఉందన్నారు. కేసీఆర్ పారదోలిన ఫ్లోరోసిస్ మహమ్మారిని తట్టి లేపేలా ప్రభుత్వ పనితీరు ఉందన్నారు.సమైక్యాంధ్ర పాలకుల తొత్తు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.నల్లగొండ జిల్లాలో ఓట్లేసిన ప్రజలు జిల్లా మంత్రులకు, నేతలకు కనిపించడం లేదా అంటూ ప్రశ్నించారు.టెయిల్‌పాండ్ ఎందుకు ఖాళీ అయ్యిందని, దానికి బాధ్యులు ఎవరో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దీనికి సమాధానం చెప్పే బాధ్యత ముఖ్యమంత్రి,జిల్లా మంత్రులపై ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం నీటి వనరుల విషయంలో సోయిలేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు.జిల్లా మంత్రులు తాగిన మైకంలో ఉండి నిర్లక్ష్యం చేస్తున్నారా అంటూ ఫైరయ్యారు..నల్లగొండ జిల్లాలను ఏడారిగా మార్చే ప్రయత్నం జరుగుతుందన్నారు.60 ఏండ్లు కృష్ణా జలాల విషయంలో మన హక్కులను కొట్లాడక జిల్లాను కరువుకోరల్లోకి నెట్టారన్నారు.ఫ్లోరోసిస్ కాంగ్రెస్ పాపం వల్లే వచ్చిందని విమర్శించారు.హామీలకు మోసపోయి కాంగ్రెస్‌కు ఓటేస్తే మత్తునిద్రలో ప్రభుత్వం ఉందన్నారు. టెయిల్ పాండ్ నీటిచౌర్యానికి జిల్లా మంత్రులు, రేవంత్‌రెడ్డే బాధ్యులన్నారు.నీటిచౌర్యంపై విచారణ చేసి, ప్రజలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కృష్ణా నీటిదోపిడీపై పల్లెల్లోకి ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నేతలను నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మోసపు హామీలను నమ్మి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటేస్తే ప్రజలను కరువులోకి నెట్టారని ఆరోపించారు.హామీలు నెరవేర్చడం పక్కకు పెడితే ఉన్న అవ కాశాలను పక్క రాష్ట్రాలకు ధారాదత్తం చేస్తున్నారని ఆరోపించారు.టెయిల్‌పాండ్ నీటి విషయంలో ప్రభుత్వం స్పందించక పోతే మరో ప్రజాఉద్యమం తప్పదని హెచ్చరించారు.

బీఆర్‌ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపు ఖాయం

- ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండడెస్క్



బీఆర్‌ఎస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా క్యామ మల్లేశ్ గెలుపు ఖాయమని ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి అన్నారు.ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగాఅర్వపల్లి మండల కేంద్రంలోని శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రచార కార్యక్ర మంలో భాగంగా ప్రత్యేక రోజు కార్యక్రమాన్ని నిర్వహి ంచారు.ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, గాదరి కిశోర్‌కుమార్, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో తర్వాత కాంగ్రెస్‌లో ఎవరికి వారే వెన్నుపోటు పొడుచుకుంటు న్నారని ఆరోపించారు.బీఆర్‌ఎస్ లేకుండా ఎవరి తరం కాదని అలనాటి చంద్రబాబు లాంటి నాయకులను తరిమేసిన చరిత్ర తమ పార్టీకి ఉందన్నారు. నేడు సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. ప్రజలకు పాలన చేయమంటే తప్పించుకొని తిరుగు తున్నారని విమర్శించారు. రైతులు కరువుతో అల్లాడుతున్నారని, వారికి నీరివ్వకుండా మోసం చేశారని తెలిపారు.భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే మీ బీఆర్‌ఎస్ అభ్యర్థిగా బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి క్యామ మల్లేశ్‌ను భారీ మెజారితో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్,స్థానిక నాయకులు ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి, క్యామమల్లేశ్‌లను గజమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మెన్లు గుజ్జ దీపికా యుగంధర్‌రావు, ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్యగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

పోలింగ్‌కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను, అమ్మ ఆదర్శపాఠశాలలను శుక్రవారం కలెక్టర్ వెంకట్రావు ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల కింద మంజూరైన పనులను జూన్‌కెల్లా పూర్తి చేయాలన్నారు.సాధ్యమైనంత తక్కువ ఖర్చుతో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పనులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా పాఠశాలలో తాగునీరు, టాయిలెట్స్, విద్యుత్ వంటి మౌలిక వసతులు ,చిన్న చిన్న మరమ్మతులను చేపట్టి పూర్తి చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఇంజనీరింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.తిరుమలగిరి మండలంలో 25 పనులు మంజూరు కాగా 17 పనులు గ్రౌండ్ చేశారని మిగతా మంజూరైన పనులు కూడా త్వరగా గ్రౌండ్ చేయాలని ఆదేశించారు.పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు.అదేవిధంగా నెల్లిబండతండా గ్రామంలోని పాఠశాల లోని పోలింగ్‌కేంద్రాన్ని పీఎస్ నెంబర్ 321 కేంద్రాన్ని పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా ఉన్న పోలింగ్ కేంద్రాల పనులు పోలింగ్ సమయం కంటే ముందుగానే పూర్తి చేయాలని, అట్టి పోలికేంద్రాలను పోలింగ్‌కు సిద్ధం చేయాలని తెలిపారు.జిల్లాలోని అన్ని ఆదర్శ పాఠశాలలో విద్యుత్ బిల్లుల కోసం నిధులు మంజూరుచేశామన్నారు.ప్రధానోపాధ్యాయులు వెంటనే బిల్లులు చెల్లింపు చేసి నిరంతరంగా విద్యుత్ ఉండేటట్లుగా చూడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, ఎంపీడీఓ లాజర్, ఎంఈఓ శాంతయ్య,ఈ రంగారావు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



"కాంగ్రెస్‌లోనే ఉన్నాం'

నవతెలంగాణ-మునగాల

మండలంలోని ఆకుపాముల గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఎవరూ పార్టీకి రాజీనామా చేయలేదని సోషల్ మీడియా కోఆర్డినేటర్ గోపి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.గురువారం గ్రామానికి చెందిన మండల కిసాన్ సెల్ నాయకులు లిక్కి రామరాజుయాదవ్ పార్టీకి రాజీనామా చేసినట్టుగా కొన్ని పత్రికలలో వచ్చి వార్త అవాస్త మని చెప్పారు.పార్టీకి రాజీనామా చేసేందుకు నిర్ణయం తీసుకుంటున్నానని,.దీనిపై మీ అభిప్రాయం తెలియజేయాలని పార్టీ అధ్యక్షులు రామరాజును కోరారని తెలిపారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-నల్లగొండడెస్క్



ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. శుక్రవారం ఆయన అర్వపల్లి మండలకేంద్రంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో నేటి వరకు వచ్చిన ధాన్యం వివరాలను, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలుకేంద్రంలో బస్తాలు అందుబాటులో ఉన్నాయన్నారు.తమకు ధాన్యం ఎగుమతికి రోజువారిగా నాలుగు లారీలు కావాలని కలెక్టర్‌కు విన్నవించుకున్నారు.ఆయన సివిల్ సప్లై అధికారులకు తెలియజేసి. ధాన్యం ఇక్కడ ఎక్కువగా వస్తుందని లారీలు ఎక్కువగా పంపించాలని తెలియజేశారు. రైతులను పిలిచి ఏమైనా సమస్యలు ఉన్నాయా? అన్ని రకాల వస్తువులు కల్పిస్తున్నారని వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఏమైనా ఇబ్బందులకు గురైతే తమకు తెలియజేయాలని సూచించారు. రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించి ధాన్యాన్ని సరైన మద్దతు ధరను రైతులుపొందాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి, మండల తహసీల్దార్ శ్రీనివాసులు, మండల వ్యవసాయ అధికారి శశిధర్‌రెడ్డి, ఎంపీడీఓ సందీప్‌కుమార్, ఏపీఎం మల్లేశ్, ఏఈఓ శోభారాణి,పీఆర్ఏఈ అశోక్, ఆర్ఐ కర్నాకర్, ఐకేపీ నిర్వాహకులు కృష్ణవేణి, రైతులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-మునగాల

నేడు మునగాల టౌన్ లో ఉదయం 7 నుండి 11గంటల వరకు విద్యుత్ సర ఫరా ను నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఇ వికాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.11కెవి లైన్ కు అడ్డు గా వు న్న చెట్లను తొలగించేందుకు సరఫరా లో ఆటంకం కలుగుతుందని చెప్పారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

జాతీయ రహదారిపై ఇంజనీరింగ్ లోపాలను సవరించాలి

- సర్వీస్ రోడ్లు పూర్తి చేయాలి
- జంక్షన్, గ్రామాల వద్ద సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి
- ఎస్పీ రాహుల్‌హెగ్డే

నవతెలంగాణ-సూర్యాపేట

జాతీయ రహదారిపై ఉన్న ఇంజనీరింగ్ లోపాలను సవరించాలని ఎస్పీ రాహుల్‌హెగ్డే పేర్కొన్నారు.రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణలో భాగంగా శుక్రవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో జాతీయ రహదారుల భద్రత సంస్థ,జీఎంఆర్‌సంస్థ, ఎన్‌హెచ్-65 కలిగిన సర్కిల్‌ఇన్‌స్పెక్టర్స్,ఎస్సైలతో నిర్వహించిన రోడ్డు భద్రత సమావేశంలో ఆయన మాట్లాడారు.జిల్లాలో సుమారు 80 కిలోమీటర్లు జాతీయ రహదారి విస్తరించి ఉందన్నారు.ఈ మార్గం వాణిజ్య, రవాణాపరంగా, ఇతర రాష్ట్రాలు కలుపుతూ వున్నదని తెలిపారు. పండుగల సమయంలో హైదరాబాద్-విజయవాడ ప్రయాణాలు, దురాజ్‌పల్లి జాతర, గ్రామాల్లో వ్యవసాయ పనులు ఇలా నిత్యం రద్దీగా ఉంటుందని చెప్పారు.కాగా ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి చాలా మంది మృత్యువాత పడుతు న్నారని తెలిపారు.ఈ మార్గంలో తాము లోపాలను గుర్తించామన్నారు.



ప్రధా నంగా రహదారిపై పలు చోట్ల ఇంజనీరింగ్ లోపాలు ఉన్నాయన్నారు.ఎక్కడపడితే అక్కడ రోడ్డు మధ్యలో మార్గాలు తెరిచారని, గ్రామాల నుండి వచ్చే లింక్ రోడ్లు చాలా ప్రమాదకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. సర్వీస్ రోడ్లు పూర్తి అవ్వలేదని, గ్రామాల వద్ద సూచిక బోర్డ్స్‌పై అవగాహన లోపం ఉన్నదని తెలిపారు.చాలా జంక్షన్‌ల వద్ద ఫ్లై ఓవర్స్ అవసరం ఉందన్నారు.పాసెజ్‌లు హైట్ కూడా తక్కువ ఉండడం వల్ల పెద్ద వాహనాలు వెళ్ళడం లేదన్నారు.ఎన్‌హెచ్‌కు ఎక్కే వద్ద గ్రామీణ రోడ్లు సరైన లెవల్ లో లేవని పేర్కొన్నారు.అవసరమైన చోట సైన్‌బోర్డ్ ఏర్పాటు తక్కువగా ఉందని తెలిపారు.సెంట్రల్ లైటింగ్ కూడా తక్కువగా ఉన్నదని పేర్కొన్నారు ఎన్‌హెచ్‌ఏఐ, జీఎంఆర్ అధికారులు సమన్వయంతో పని చేసి లోపాలను త్వరగా సవరించడానికి కృషి చేయాలని కోరారు.రోడ్డు ప్రమాదాల నివారణలో అందరం సమన్వయంతో పని చేసి లోపాలను సవరించి రోడ్డు నియమనిబంధనలపై ప్రజలకు, వాహనదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. సరికొత్త ప్రణాళికతో రోడ్డు ప్రమాదాలను తగ్గించి మరణాలు సంభవించకుండా చూడడం ప్రాథమిక బాధ్యత అన్నారు. ప్రజలు, వాహనదారులు పాసేజ్‌లను, అండర్ పాస్‌లను సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఎక్కడపడితే అక్కడ వాహనాలు రోడ్లు దాటించవద్దని, రాంగ్‌రూట్‌లో వాహనాలు నడపవద్దని కోరారు.ఎన్‌హెచ్‌ఏఐ, జీఎంఆర్ అధికారులు మాట్లాడుతూ ఎన్ హెచ్ 65 పై ఇప్పటికే చాలా జంక్షన్, బ్లాక్ స్పాట్స్ వద్ద ఇంజనీరింగ్ లోపాలను సవరిస్తున్నామని పేర్కొన్నారు.పాసెజ్‌లు, సర్వీస్ రోడ్లు, ఫ్లైఓవర్‌ల నిర్మాణం కోసం చర్యలు తీసుకున్నామన్నారు.త్వరలో అన్ని లోపాలను సవరిస్తామని, సెంట్రల్ లైటింగ్ పెంచుతామని తెలిపారు.ఈ సమావేశంలో అదనపుఎస్పీ నాగేశ్వరరావు, ట్రైనీ ఐపీఎస్ రాజేష్ మీనా,ఎన్‌హెచ్ 65 టెక్నికల్ మేనేజర్ రాదేశ్యాం షైని,ఎన్‌హెచ్‌ఏఐ జనరల్ మేనేజర్ శ్రీకాంత్,జీఎంఆర్ అధికారులు మాల్యాద్రినాయుడు, నాగకృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ వీరరాఘవులు, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ జితేందర్‌రెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు రాజశేఖర్, రామకృష్ణారెడ్డి, రజితారెడ్డి, రాము, చివ్వెంల,మునగాల, కోదాడ రూరల్ ఎస్సైలు, ట్రాఫిక్ ఎస్సైలు, జిల్లా రోడ్డు సేఫ్టీ బ్యూరో ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

రూ.10వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని లింగాల గ్రామంలో అరవింద్ వరలక్ష్మీ దంపతుల కుమార్తె పూజిత వివాహానికి అదేగ్రామానికి చెందిన దొంగరి గోపికృష్ణ శుక్రవారం రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ సందర్భంగా గోపికృష్ణ మాట్లాడుతూ రానున్న రోజుల్లో కూడా ఇదేవిధంగా సహాయం కొనసాగిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు

నవతెలంగాణ-తుంగతుర్తి

వేసవిలో గ్రామాల్లోని నీటి సమస్య తలెత్తకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు ముందస్తు చర్యల్లో భాగంగా చేతిపంపులకు మరమ్మతులు చేయిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి కటక నవీన్ తెలిపారు.శుక్రవారం మండలపరిధిలోని తూర్పుగూడెం గ్రామంలో రిపేరులో ఉన్న చేతిపంపుకు మరమ్మతులు చేయించి మాట్లాడారు.గ్రామీణ ప్రాంత ప్రజల అవసరాలను తీర్చే బోర్లపై అధికారులు దృష్టి సారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెకానిక్ మల్లెపాకసోమయ్య గ్రామపంచాయతీ సిబ్బంది మహేష్,నర్సయ్య, అవిలయ్య, తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బకు వ్యక్తి మృతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



వడదెబ్బకు వ్యక్తి మృతి చెందిన సంఘటన హుజూర్‌నగర్ పట్టణపరిధిలోని 11వ వార్డులో చోటుచేసుకుంది.మృతుని కుటుంబసభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం.. పట్టణ పరిధిలోని వేపల సింగారం రోడ్డు నందుగల ఎన్‌సీఎల్ ట్రాన్స్‌పోర్టులో కస్తాల విజయ్ సెక్యురిటీ గార్డుగా పని చేస్తున్నాడు.గురువారం రాత్రి విధులు ముగించుకొని ఇంటికి వచ్చిన విజయ్ నీరసంగా ఉండడంతో కుటుంబసభ్యులు ప్రయివేట్ ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించారు.అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తీసుకెళ్లాలని సూచించడంతో ఖమ్మం తీసుకెళ్తుండగా మార్గమధ్యలో చనిపోయాడు. మృతుని భార్య, పిల్లలు ఉన్నారు.

ఓఆర్‌ఎస్ ప్యాకెట్ల పంపిణీ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని భక్తాళాపురం, ధర్మాపురం గ్రామాల్లో శుక్రవారం ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ఉపాధి కూలీలకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఎన్‌ఎం సరిత మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున కూలీలు పని ప్రదేశంలో సరిపడా మంచినీళ్ల తాగాలన్నారు.ఎండలో ఎక్కువగా సేపు ఉండకూడదని వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.శరీరంలో నీటి శాతం తగ్గకుండా ఉండేందుకు ఓఆర్‌ఎస్ ద్రావణం తాగాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆశాలు సుమలత, ఫీల్డ్ అసిస్టెంట్ లకావత్ నాగరాజు, అంగన్వాడి లక్ష్మీ,ఉపాధికూలీలు, తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు వేగవంతం చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం సూచించారు. భద్రాచలం పర్యటన తిరుగు ప్రయాణంలో భాగంగా శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్ ఎస్.వెంకట్రావ్‌తో కలిసి అమ్మ ఆదర్శపాఠశాలల పనుల పురోగతిపై సమీక్షించారు.ఈ సందర్భంగా విద్యా శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి బుర్ర వెంకటేశం మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికలు నేపధ్యంలో ఎన్నికల కమిషన్ విద్యాశాఖ ద్వారా జరిగే అమ్మ ఆదర్శ పాఠశాల పనులకు మినహాయింపు ఇచ్చిందన్నారు.జిల్లాలో జరుగుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.జిల్లాలో మంజూరైన 536 పాఠశాలలో 59 పాఠశాలలో పనులు పూర్తయ్యాయని, మిగిలిన 337 పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని వివరించారు.

ఎడ్లవిజయ్ శిరీష దంపతులను ఆశీర్వదించిన మంత్రి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని మిర్యాలగూడలో గల స్వర్ణ అధ్యయన వేదిక కన్వీనర్ కాకి భాస్కర్ మేకల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన వివాహానికి భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హాజరై ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో వివాహ బంధానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, ఆదర్శ వివాహాలు జరగడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మార్జున్, మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, జెడ్పీటీసీ సైదిరెడ్డి,ఎంపీపీ గూడెపు శ్రీనివాస్,సీనియర్ నాయకులు సాములశివారెడ్డి, దొంతగాని శ్రీనివాస్,కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి తన్నీరు మల్లికార్జున్, ఎండి.అజీజ్‌పాషా,దగ్గుపాటిబాబురావు,అమర్‌నాథ్‌రెడ్డి, మున్సిపల్‌కౌన్సిలర్లు,బంధుమిత్రులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్‌రూమ్‌కు ఈవీఎంల తరలింపు

నవతెలంగాణ-తుంగతుర్తి

మే 13న జరిగే భువనగిరి పార్లమెంట్‌స్థానానికి జరిగే ఎన్నికలకు సంబంధించి జిల్లా కేంద్రం నుండి వచ్చిన ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌కు తరలించి భద్రపరిచినట్లు తహసీల్దార్ రమణారెడ్డి తెలిపారు.407 కంట్రోల్ యూనిట్లు,407 బ్యాలెట్లు యూనిట్లు,456వీవీప్యాట్లు వివిధ పార్టీల నాయకుల సమక్షంలో స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరిచామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బీఎస్.లత,తహసీల్దార్ అమీన్‌సింగ్,సీఐ శ్రీనునాయక్,ఎస్ఐ ఏడుకొండలు పాల్గొన్నారు.

రూ.లక్ష నగదు స్వాధీనం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రం జనగం సూర్యాపేట జాతీయరహదారిలోని ఈదుల పర్రే తండా గ్రామ సమీపాన వశిష్ట పాఠశాల వద్ద ఎన్నికల కోడ్ సందర్భంగా ఏర్పాటుచేసిన జిల్లా సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద శుక్రవారం ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకొస్తున్న వ్యక్తి దగ్గరనుంచి లక్ష రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నామని ఎస్సై కే.సత్యనారాయణ తెలిపారు. మాచర్ల గోపికృష్ణ టీఎస్07ఈసీ0077 గల వాహనంలో సొంత అవసరాల కోసం లక్ష రూపాయలు తీసుకొని జనగాం నుండి తొర్రూర్‌కు ప్రయాణం చేస్తున్న క్రమంలో చెక్‌పోస్ట్ వద్ద తనిఖీ నిర్వహించి నగదును స్వాధీనం చేసుకుని సీజ్ చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈ నవీన్, హెడ్ కానిస్టేబుల్ గోపినాయక్, కానిస్టేబుళ్లు మురారిసైదులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో అవకతవకలు జరగకుండా చూడాలి

నవతెలంగాణ-చివ్వెంల



ధాన్యం కొనుగోలులో అవకతవకలు జరగకుండా చూడాలని జెడ్పీ సీఈఓ అప్పారావు, డీసీఓ పద్మ అన్నారు.శుక్రవారం మండలంలోని చందుపట్ల,అక్కలదేవిగూడెం ,చివ్వెంల గ్రామాలలోని ధాన్యం సేకరణ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం ధాన్యం మాయిశ్చర్‌ను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.సేకరించిన ధాన్యం మిల్లులకు పంపించిన ధాన్య వివరాలు, ట్యాబ్‌లను పరిశీలించడం ద్వారా తెలుసుకున్నారు.అనంతరం చందుపట్లలో హరితహారం మొక్కలకు శుక్రవారం గ్రీన్‌డే సందర్భంగా వాటరింగ్ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సంతోష్‌కుమార్, ఎంపీఓగోపి,అగ్రికల్చర్ ఆఫీసర్ ఆశకుమారి, ఏపీఎం రాంబాబు,ఏఈఓ ప్రియాంక, కార్యదర్శులు చలమయ్య, మల్లయ్య,రజిని, వీఓఏలు శారద, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

నవతెలంగాణ-నాగారం



ధాన్యం కొనుగోలు ను వేగవంతం చేయాలని స్పెషల్ ఆఫీసర్ డీఆర్‌డీఓ జి.మధుసూదనరాజు అన్నారు.శుక్రవారం మండలపరిధిలోని పసునూరు, పస్తాల, పాటిమీదిగూడెం గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి మాట్లాడారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని పేర్కొన్నారు.కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు ట్యాబ్ ఎంట్రీ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలుకేంద్రాల్లో అవకతవతలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం శోభారాణి, ఏఓ గణేష్, ఏఈఓ సాయిరాజ్,వీబీకే కంచరి స్వరూప,నిర్వాహకులు మామిడి అనిత, పొదిల సుభద్ర, రైతులు పాల్గొన్నారు.

గ్రీన్ డే కార్యక్రమం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో గ్రీన్‌డే కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ రామచంద్రరావు శుక్రవారం మొక్కలకు నీరుపోశారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ పాండురంగన్న, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

తండాల్లో ఎక్సైజ్ దాడులు



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

రామన్నపేట ఎక్సైజ్ అధికారులు శుక్రవారం మండలంలోని కొర్రతండా, డాకుతండా, సీత్యతండా, రాధానగర్ తండ, అంగోతు తండ, పొర్లగడ్డ తండాల్లో సారా తయారీ కేంద్రాలపై దాడులు చేశారు. ఈ సందర్భంగా 68 లీటర్ల సారాయి, 35 కిలోల బెల్లం, 2,200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. ముగ్గురిపై కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో భువనగిరి, రామన్నపేట, మోత్కూర్, ఆలేరు ఎక్సైజ్ పోలీసులు పాల్గొన్నారు.

3

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

శనివారం | ఏప్రిల్ 20, 2024 | www.navatelangana.com

వాటర్‌ట్యాంకు పైప్‌లైన్ ఏర్పాటు

- నవతెలంగాణ కథనానికి స్పందన



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

'ప్రజాధనం వృథా.. ఉపయోగంలో లేని శ్మశాన వాటిక' అనే శీర్షికతో నవతెలంగాణ మినీలో ప్రచురితమైన కథనానికి శుక్రవారం గ్రామపంచాయతీ సిబ్బంది స్పందించారు. నిర్మాణం పూర్తయి ఏండ్ల తరబడి నిరుపయోగంగా ఉన్న శ్మశానవాటిక స్నానపు గదుల పైన ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకులకు శుక్రవారం గ్రామపంచాయతీ సిబ్బంది పైపు లైన్ ద్వారా నీటి వసతి కల్పించారు. వార్త కథనం సందర్భంగా పంచాయతీ కార్యదర్శి చెప్పిన వివరణలో భాగంగా శుక్రవారం సిబ్బందితో పైపులైన్ నిర్మాణం చేయించి మాట నిలబెట్టుకున్నారు. శ్మశాన వాటిక స్నానపు గదులకు నీటి వసతి కల్పించినందుకు ప్రజలు పంచాయతీ కార్యదర్శికి కృతజ్ఞతలు తెలిపారు.

సీపీఐ(ఎం) నామినేషన్.. భారీ ర్యాలీ

- స్వచ్ఛందంగా తరలివచ్చిన ప్రజలు
- ఎరుపెక్కిన భువనగిరి
- ఆకట్టుకున్న మహిళల డప్పు ప్రదర్శన







నవతెలంగాణ-భువనగిరి

మండుటెండలో సుమారు 40 రెండు డిగ్రీల వేడి కొలిమిలో ఎర్ర జెండా చేత పట్టుకొని సీపీఐ(ఎం)ను గెలిపించాలని కోరుతూ ప్రజలు స్వచ్ఛందంగా ర్యాలీలో పాల్గొన్నారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ నామినేషన్ సందర్భంగా భువనగిరి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక రైల్వే స్టేషన్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీలో సీపీఐ(ఎం) అభ్యర్థితో పాటు సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్యలు ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. మహిళల డప్పు కళాకారుల ప్రదర్శన ఆకట్టుకుంది డప్పు కళాకారులతో పాటూ మహిళా కోలాట బృందం ప్రజానాట్యమండలి కళాబృందాలు నృత్యాలు చేస్తూ పాటలు పాడుతూ ముందుకు సాగారు. ఎర్రజెండాల చేతబట్టిన కార్యకర్తలు, నాయకులు, ప్రజలు గెలిపించాలని మోడీని ఓడించాలని కోరుతూ నినాదాలు చేశారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ ర్యాలీలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మితోపాటు జిల్లా అధ్యక్షురాలు బట్టుపల్లి అనురాధ డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కోటా రమేష్ అనగంటి వెంకటేశులు నృత్యం చేశారు. మహిళలు ఎర్ర చీరలు పురుషులు ఎర్ర షెడ్యూల్ వేసుకొని భువనగిరి అంతా ఎరుపుమయం చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ర్యాలీలో మంచినీటి ప్యాకెట్లు సరఫరా చేశారు. స్థానిక రైల్వే స్టేషన్ నుండి ఏ ఆర్ గార్డెన్ వరకు రెండు కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించారు.

మోత్కూర్: సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండీ జహంగీర్ నామినేషన్ సందర్భంగా భువనగిరిలో జరిగిన భారీ ర్యాలీకి మోత్కూర్ మండలం నుండి సీపీఐ(ఎం) కార్యకర్తలు పాల్గొన్నారని మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు తెలిపారు. ప్రజల పక్షాన ఉంటూ, నిస్వార్థంగా పనిచేస్తున్న ఎండీ జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలోమామిడి కృష్ణ, దాడిపల్లి ప్రభాకర్, పిట్టల చంద్రయ్య, పాటి శ్రీనివాస్ రెడ్డి, పైళ్ల రామ్ రెడ్డి, ఎన్నం వెంకట్ రెడ్డి, చింతకింది సోమరాజు, దడిపల్లి సైదులు, లక్ష్మి.. కవిత, తదితరులు పాల్గొన్నారు.

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అవకాశవాదులను, మతోన్మాదులను ఓడించి, ప్రజాసమస్యలపై పోరాడుతున్న ప్రజల మనిషి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం మోత్కూర్ మండలం పాటిమట్ల సీపీఐ(ఎం) గ్రామశాఖ సమావేశం రచకొండ కనకయ్య అధ్యక్షతన జరిగింది. ఆ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తూ, పరిస్కారం కోసం ప్రజలను చైతన్యం చేస్తున్న ప్రజల నాయకుడు ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వనం శాంతి కుమార్, కార్యదర్శి రాచకొండ కనకయ్య, కురిమిటి యాదయ్య, బండి రవి పాల్గొన్నారు.

చౌటుప్పల్: భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్ నామినేషన్ సందర్భంగా భువనగిరిలో నిర్వహించిన సభకు శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని 9, 10 వార్డుల శాఖల నుండి ఆ పార్టీ కార్యకర్తలు మున్సిపల్ సహాయకార్యదర్శి దండ అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో భువనగిరికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా అరుణ్‌కుమార్ మాట్లాడుతూ నిత్యం ప్రజలతో మమేకమై ప్రజాపోరాటాలతో ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్న సీపీఐ(ఎం) నుండి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా ఎమ్‌డి.జహంగీర్‌ను ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేప రాజు, ఎర్రసాని సతీశ్, గుణమోని రాములు, అయిలయ్య, కలకుంట్ల శివ, నెల్లికంటి నర్సింహా, గుణమోని స్వామి, బాతరాజు లక్ష్మయ్య పాల్గొన్నారు.

దెస్క్: దేశ సమైక్యత, సమగ్రతకు ముప్పు తెస్తున్న బీజేపీని గద్దె దించటమే లక్ష్యంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో ఓడించి భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపు కోసం వామపక్ష ప్రజాతంత్ర లౌకికవాదులు కలసి రావాలని సీపీఐ(ఎం) గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు కోరారు. శుక్రవారం పెద్ద పడిశాల గ్రామంలోని సీపీఐ(ఎం) ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బీజేపీ సర్కారు కులం, మతం, భాష, సంస్కృతి, ఆహార అలవాట్లు పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి, లౌకిక ప్రజాస్వామ్య, సమాఖ్య స్ఫూర్తికి, భంగం కలిగిస్తుందని విమర్శించారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంపై పూర్తి అవగాహన కలిగి నిత్యం ప్రజాసమస్యలపై పోరాడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీరును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ పోతరబోయిన అంజయ్య, మండల కమిటీ సభ్యులు ఎండీ ఖలీల్, యం.బాలయ్య లింగయ్య పాల్గొన్నారు.

ఆలేరు టౌన్: భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థిగా ఎండి జహంగీర్ నామినేషన్ వేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని, ఆలేరు మండలం మరియు పట్టణం నుండి మండల పట్టణ కమిటీ సభ్యులు అభిమానులు వాహనాలలో భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బివి రాఘవులు, చెరుపల్లి సీతారాములు, ఎస్ వీరయ్య , మల్లు లక్ష్మి, కొండమడుగు నరసింహలతో కలిసి రోడ్‌షోలో పాల్గొన్నారు. పార్టీ ఎన్నికల నిర్వహణ కొరకు ఎన్నికల ఆర్థిక సాయం పట్టణ కమిటీ సభ్యులు అందజేశారు. నామినేషన్, కార్యక్రమానికి తరలి వెళ్ళిన వారిలో మండల, పట్టణ కార్యదర్శులు, పార్టీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రెండవ రోజు ఐదు నామినేషన్లు దాఖలు

నవతెలంగాణ-భువనగిరి

లోక్‌సభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియయలో భాగంగా రెండవ రోజు శుక్రవారం ఐదు నామినేషన్లు దాఖలయ్యాయని భువనగిరి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జెండగే ఒక ప్రకటనలో తెలిపారు. సీపీఐ(ఎం) అభ్యర్థిగా ఎండీ జహంగీర్ ఒక సెట్ నామినేషన్ వేశారు. బీజేపీ అభ్యర్థిగా డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ఒక సెట్ నామినేషన్ వేశారు. సోషలిస్ట్ పార్టీ (ఇండియా) అభ్యర్థిగా రచ్చ సుభద్రారెడ్డి ఒక సెట్ నామినేషన్ వేశారు. స్వతంత్ర అభ్యర్థిగా మెగావత్ చందు నాయక్ ఒక సెట్ నామిమేషన్ వేశారు. స్వతంత్ర అభ్యర్థిగా రేకల సైదులు ఒక సెట్ నామినేషన్ వేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-తుర్కపల్లి

వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం పెద్ద తండా గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వడ్ల కొనుగోలు సెంటర్ వారు రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకూడదని అన్నారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నాణ్యమైన ధరను పొందాలని రైతులకు తెలిపారు. సెంటర్లో ఎలాంటి సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి. ఝాన్సీ లక్ష్మీబాయి, పంచాయతీ కార్యదర్శి స్వరూప, పిఎసిఎస్ సీసీ రమేష్, రైతులు పాల్గొన్నారు

నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి



నవతెలంగాణ-తుర్కపల్లి

మండల పరిధిలోని ప్రతి గ్రామంలో ఎలాంటి నీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో కార్యదర్శులు నీటికి సంబంధించిన ఏడు రిజిస్టర్‌లను రోజువారీగా నిర్వహణ చేయాలని అన్నారు. మండలంలో ఇప్పటివరకు ఎలాంటి నీటి సమస్య లేదని అన్నారు. నీటి సమస్య వచ్చినచో అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి సమస్య పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.ఝాన్సీ లక్ష్మీబాయి, గ్రామ ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే బీర్ల



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మరోసారి మానవత్వం చాటుకున్నారు.భువనగిరిలో ఓ వివాహ వేడుకకు హాజరై ఆలేరుకు వెళ్లే దారి లో రోడ్డు ప్రమాదం జరుగగా, ఈ ఘటన చూడగానే బీర్ల ఐలయ్య తన కాన్వాయ్ ఆపి ప్రమాద బాధితుల వద్దకు వెళ్లారు.అక్కడ మహిళకు తీవ్రగాయాలు కాగా వారి వద్దకు చేరుకొని గాయపడ్డ వారిని వెంటనే తన కారులో భువనగిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ఓం సాయి ప్లాస్టిక్ గోదాం దగ్ధం



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని ఓం సాయి ప్లాస్టిక్ గోదాంలో అగ్నిప్రమాదం శుక్రవారం జరిగింది. స్థానికులు ఫైర్ స్టేషన్ కు సమాచారం ఇవ్వడంతో ఫైర్ ఇంజన్ సాయంతో మంటలను మంటలను ఆర్పారు. గోదాంలో అగ్ని ప్రమాదం ఎలా జరిగిందో ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సింది.ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి హాని జరగలేదని పోలీసులు తెలిపారు. కొంతమేర ఆస్తి నష్టం జరిగిందని సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.అశోక్ రెడ్డి తెలిపారు

రైతులు ఎవరూ అధైర్యపడొద్దు

- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-ఆలేరుటౌన్

రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని ఆలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో పిఏసీఎస్ వడ్ల కొనుగులు కేంద్రంలో ధాన్యం కాంట నిర్వహించి వెంటనే లారీలతో లోడ్ చేయాలని కోరుతూ బీర్ల ఐలయ్య, కలెక్టర్ హన్మంత్ కె జెండగే, సంబంధింత అధికారులతో ఫోన్ మాట్లాడి సమస్య వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఈ మేరకు అధికారులు స్పందించి లారీలను కొనుగులు కేంద్రం వద్దకు అధికారులు పంపించారు. కాంట నిర్వహించి కొనుగులు చేసిన ధాన్యాన్ని లారీల్లో లోడ్ చేసి పంపించారు. రైతులు ఎవరు అధర్య పడవద్దని, ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు.

ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది



నవతెలంగాణ-తుర్కపల్లి

ఉపాధ్యాయ వృత్తి చాలా ఉన్నతమైందని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు ఆర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ స్కూల్ అసిస్టెంట్ మన్నెం వెంకట్ రెడ్డి ఉద్యోగ విరమణ, వీడ్కోలు, సన్మాన సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. మన్నెం వెంకటరెడ్డి తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమాన్ని నిర్వహించి వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులు అందరూ వెంకటరెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తల్లిదండ్రులను, పెద్దలను పూజించిననాడే దేశం బాగుంటుందని అన్నారు. వెంకట్ రెడ్డి తుర్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2012 నుండి 20 24 వరకు పని చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఐ ఈ కోఆర్డినేటర్ పెసరు లింగారెడ్డి, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు జాలిగామ రామ్మోహన్, జిల్లా జనరల్ సెక్రెటరీ ధర్మారం వెంకటయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు మంద సోమరాజు, పి ఆర్ టి యు పత్రిక సంపాదక వర్గ సభ్యులు ఉపేందర్ రావు, మోటే సత్తయ్య, కరుణాకర్ రెడ్డి, పాతూరి సురేందర్ రెడ్డి,, కోమటిరెడ్డి నరసింహారెడ్డి, కే శ్యాంసుందర్, ఎమ్ ఎల్ మర్రెడ్డి, వెంకట్ రెడ్డి ,ఈగ శ్రీనివాస్, శ్రీహరి అయ్యంగార్, రేపాక గిరిధర్ రెడ్డి, మైలారం సత్తయ్య, బిక్షమయ్య, శశికాంత్, సత్యనారాయణ ,మండల జిహెచ్ఎం ఉపాధ్యాయులు మాలతి, రవీందర్ ,మంజూషా రాణి, బాలమని, సత్యం, స్వరూపారాణి, కార్యక్రమ నిర్వాహకులు పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు సుజీవన్ రావు, ప్రధాన కార్యదర్శి చెన్న నాగిరెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీకి ఓటేస్తే మోరీలో వేసినట్టే

- మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



నవతెలంగాణ-రాజపేట

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీకి ఓటేస్తే మోరీలో వేసినట్టేనని, భువనగిరి ఖిల్లా పైన ఈ సారి బీఆర్ఎస్ గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత పేర్కొన్నారు. రాజాపేట మండల కేంద్రంలో పార్లమెంటరీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగం మార్చే ప్రమాదం ఉందని కాబట్టి బిజెపికి ఓట్లు వేస్తే మోరీలో వేసినట్టే అని తెలిపారు. ఈడీ, కేడీల పేరుతో రాష్ట్ర ప్రభుత్వాలను బెదిరిస్తున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి 420 మోసగాడు, ప్రపంచంలో ఎక్కడ వెతికిన ఇలాంటి మోసగాడు దొరకడని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఇంతవరకు రైతుబంధు లేని వాళ్లకు ఓటు ఎందుకు వేయాలని నిలదీశారు. కాంగ్రెస్ అంటేనే కరువు అని కరువు అంటేనే కాంగ్రెస్ ఉన్నట్టు ఈ పాలన కొనసాగుతుందని ఇలాంటి దుష్ట పరిపాలన ఎక్కడా చూడలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొప్పగాని బలమని యాదగిరి గౌడ్, జడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్లు గొల్లపల్లి రాంరెడ్డి, వెంకట్రాంరెడ్డి, గాల్ రెడ్డి, పిఎస్ఏ చైర్మన్ భాస్కర్ రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు మోత్కుపల్లి ప్రవీణ్, మధుసూదన్ రెడ్డి, ఎడ్ల బాలలక్ష్మి, జస్వంత్, సంధిల భాస్కర్ గౌడ్, మేక వెంకటేశ్వర రెడ్డి, పల్లె సంతోష్, స్వామి, తిరుపతి రెడ్డి, బాలస్వామి, మోత్కుపల్లి నవీన్, గోపిరెడ్డి, రాజు, రామచంద్రరెడ్డి, భగత్‌సింగ్, జానకిరాములు పాల్గొన్నారు.

గొంగిడి మహేందర్ రెడ్డికి సన్మానం

డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మెన్ గొంగిడి మహేందర్రెడ్డిని రాజాపేట మండల బీఆర్ఎస్ నాయకులు అవార్డు వచ్చిన సందర్భంగా ఆయనను శాలువాతో బొకేతో ఘనంగా సన్మానించారు. భారతదేశంలో ఐదు వందల పైచిలుకు సహకార సంఘాలు ఉండగా అందులో కేవలం ఐదుగురికి మాత్రమే ఉత్తమ అవార్డు రావడం హర్షించదగ్గ విషయమని గొల్లపల్లి రాంరెడ్డి తెలిపారు. సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజులలో నల్లగొండ జిల్లా సహకార బ్యాంకు ను ఇంకా అత్యుత్తమ స్థానానికి తీసుకెళ్తానని ప్రజల సహకారంతో ఈ అవార్డు రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, మహేందర్, పల్లె సంతోష్, సందుల భాస్కర్ గౌడ్, గోపాల్ గౌడ్, గాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,మోత్కుపల్లి ప్రవీణ్, సత్యనారాయణ, ప్రమోద్ సింగ్, బోనాల వెంకటేష్ ,కరుణాకర్ రెడ్డి, బాలకృష్ణ పాల్గొన్నారు.

వడగండ్ల వానకు ధ్వంసమైన వరి, మామిడి

- నష్టపరిహారం చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత డిమాండ్



నవతెలంగాణ-రాజాపేట

వడగళ్ల వానతో మండలంలోని జాల, సింగారం, తదితర గ్రామంలో ధ్వంసమైన వరిపంటలను, కాయలు రాలిన మామిడి తోటలను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పంట నష్టం జరిగిన రైతులందరికీ నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాభై ఎకరాలు మామిడి తోటలో షెడ్లు పండ్లతోటలో కాయలు రాలడం జరిగింది. వాటిని పరిశీలించి రైతులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, గొల్లపల్లి రామిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మోతుపల్లి ప్రవీణ్, ఎడ్ల బాలలక్ష్మి, సంధిలా భాస్కర్ గౌడ్ పల్లె సంతోష్ , రాముల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలి



నవతెలంగాణ-భువనగిరిటౌన్

గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయి మృతి చెందిన విద్యార్థి ప్రశాంత్ కుటుంబానికి న్యాయం చేయాలని దళిత బహుజన ఫ్రంట్, పీపుల్స్ మానిటరింగ్ కమిటీ, దళిత మహిళ నెట్వర్క్ డిమాండ్ చేశాయి. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను వారు సందర్శించారని తెలిపారు. విద్యార్థి ప్రశాంత్ కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని దళిత ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఘటన పైన పూర్తి స్థాయి విచారణ చేపట్టి బాధ్యులందరిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్, పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్, సురుపంగ శివలింగం, డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, దళిత ఉమేన్ నెట్వేర్క్ రాష్ట్ర నాయకురాలు బర్రె ప్రమీల పాల్గొన్నారు.

ఓట్లు అడిగే నైతికత కాంగ్రెస్ నాయకులకు లేదు

- మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)

కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కి నేడు ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా.. తిరిగి ఓట్లు వేయాలని ప్రజల వద్దకు ఏం ముఖం పెట్టుకొని వస్తారని, ఓట్లు అడిగే నైతికత కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదని మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మెస్సార్ గార్డెన్‌లో బీఆర్ఎస్ పార్టీ మండల ముఖ్యకార్యకర్తల ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. నేటినుంచి ఆలేరు నియోజకవర్గంలో 20న ఆత్మకూర్‌ఎం, 21న బొమ్మలరామారం, గుండాల, 27న ఆలేరు, తుర్కపల్లి, 28న రాజపేట, మోటకొండూర్, 29న యాదగిరిగుట్ట మండలల్లో భువనగిరిపార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ రోడ్డుషో ద్వారాఎన్నికల ప్రచారాన్ని నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. నేడు ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్వహించే ఎన్నికల రూట్ షో కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కాంగ్రెస్ వచ్చింది కష్టాలను తెచ్చింది: డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ప్రజలకు కష్టాలను తెచ్చిందని ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతుంటే, ధాన్యం కొనుగోలు కోసం రైతులు రోజుల తరబడి ఎదురుచూస్తున్న ప్రభుత్వంరైతులను పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుదగాని హరి శంకర్ గౌడ్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ ఎంపీటీసీయాస కవిత మండల నాయకులు భాషబోయిన ఉప్పలయ్య, ప్రతికంతం పూర్ణచందర్ రాజు, యాస ఇంద్రారెడ్డి, లగ్గాని రమేష్, కాలే మల్లేష్, కాంబోజు భాను ప్రకాష్, సోలిపురం అరుణ, కావటి ఉప్పలయ్య, గుమ్మడేల్లి మల్లయ్య, పంజాల వెంకటేష్ గడ్డం దశరథ కోరె వెంకన్న, నాతిరాజు, చందన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

భూదాన్ పోచంపల్లి పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి కుమారుడు వివాహం షామీర్పేటలోని ఎస్ఎస్ఆర్ కన్వెన్షన్ లో జరిగిన వివాహానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఫైల శేఖర్ రెడ్డి, ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, జడ్పిటిసి కోటపుష్పలత మల్లారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి, ఎంపిటిసిల పురం అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు సామ రవీందర్ రెడ్డి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మర్రి నర్సింహారెడ్డి నాయకులు బండారు ప్రకాష్ రెడ్డి బద్దం రాజేశ్వర్ వెంకటేష్ తదితరులున్నారు.

వసతి గృహాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి

- జెడ్పీ సీఈఓ శోభారాణి

నవతెలంగాణ-భువనగిరి

గురుకుల వసతి గృహాల నిర్వహణపై సంబంధిత వార్డెన్లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా పరిషత్ సీఈవో ఎస్ శోభారాణి సూచించారు. శుక్రవారం స్థానిక జెడ్పీ కార్యాలయ సమావేశపుహాల్లో విద్యా వైద్య ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పారిశుద్ధ్యం, రోజువారి మెనూ, ప్రతి విద్యార్థి హెల్త్ చార్ట్, వైద్య శిబిరాల ఏర్పాటు తదితర అంశాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టే విధంగా వార్డెన్లు కృషి చేయాలని సూచించారు. ప్రతి శుక్రవారం వసతి గృహాల పర్యవేక్షణ చేపట్టి గూగుల్ మీట్ నిర్వహిస్తూ సంబంధిత రిపోర్టును కలెక్టర్ సిఓలకు నివేదించాలని ఆదేశించారు. ముందుగా ఇటీవల గురుకుల విద్యాలయ ములో చనిపోయిన విద్యార్థి ప్రశాంత్ ఆత్మకు శాంతి కలిగించాలని కోరుతూ రెండు నిమిషాలు పాటు మౌనం పాటించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్వో డాక్టర్ పాపారావు. డి ఆర్ డి ఓ ఎంఏ కృష్ణన్. డిసిహెచ్ఓ డాక్టర్ చిన్న నాయక్. ఎస్సీ బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారులు జైపాల్ రెడ్డి యాదయ్య. రీజనల్ కోఆర్డినేటర్ రజిని. బీసీ గురుకుల సంస్థ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ రెడ్డి హాస్టల్ వార్డెన్లు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | ఏప్రిల్ 20 . 2024 | www.navatelangana.com



ఎర్ర జెండా అడ్డా..భువనగిరి గడ్డ





- కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు
- సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ నామినేషన్ దాఖలు



నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ సాయుధ విప్లవ రైతాంగ పోరాటం జరిగిన పోరాటాల ఎర్రజెండా అడ్డా భువనగిరి గడ్డ అని, వారసత్వం పుణికిపుచ్చుకున్న భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను ప్రజలు గెలిపించాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. శుక్రవారం సీపీఐ(ఎం) అభ్యర్థి నామినేషన్ అనంతరం భువనగిరి ఏఆర్ గార్డెన్లో నిర్వహించిన సభలో ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. అనేక పోరాటాలు నిర్వహించిన సీపీఐ(ఎం) చరిత్రను సీపీఐ(ఎం) పార్టీపై పోటీ చేసిన జహంగీర్ చరిత్రను, ఇతర పార్టీల, వ్యక్తుల చరిత్రను తెలుసుకొని అర్హులైన వారికే ఓటు వేయాలని కోరారు. గెలుపునకు మీరందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు .సీపీఐ(ఎం) గెలిస్తే ప్రజల హక్కులుతో పాటూ వారి సమస్యలు పరిష్కారమవుతాయని, పూర్వవైభవం భువనగిరికి వస్తుందని పేర్కొన్నారు.

సీపీఐ(ఎం)ను గెలిపించండి ..మతోన్మాద రాజకీయాలను ఓడించండి :సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి. జహంగీర్



తెలంగాణలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం లో పోటీ చేస్తున్న సీపీఐ(ఎం) సుత్తికోడం నక్షత్రం పై ఓటు వేసి గెలిపించి మతోన్మాదులకు బుద్ధి చెప్పాలని సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్ విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం నియోజకవర్గంలో అవకాశవాద రాజకీయాలు, మతోన్మాద రాజకీయాలు ఒకవైపు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే వామపక్ష భావజాలం ఉన్న సీపీఐ(ఎం) మరోవైపు నిలబడి ఎన్నికల బరిలోకి దిగామన్నారు. ప్రజలు గ్రహించి సీపీఐ(ఎం)ను ఆదరించి మతోన్మాదులను తరిమికొట్టాలన్నారు. గ్రామ గ్రామాన కమ్యూనిస్టుల ఎర్రజెండాలు రెపరెపల ఆడాలని కోరారు. 2008లో నుండి ఏర్పడ్డ భువనగిరి నియోజకవర్గంలో కోమటిరెడ్డి బ్రదర్‌లు రెండుమార్లు బూర నర్సయ్య గౌడ్ మరోమారు పోటీ చేసి గెలిచారన్నారు. ఈ నియోజకవర్గ అభివృద్ధికి దూరమైందని తెలిపారు. ప్రజలకు సేవ చేసే ఈ పదవులను వారు విలాసాలకు వాడుకున్నారని తెలిపారు. బస్వాపురం ప్రాజెక్టు, గంధ మల్ల ప్రాజెక్టు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తికాలేదన్నారు .భువనగిరిలో సాగు, తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. హైదరాబాదు నుండి భువనగిరికి నీరు కొనుకునే పరిస్థితి ఉందన్నారు. ఉపాధి ,పరిశ్రమలు మౌలిక రంగాల్లో అత్యంత వెనుకబడ్డ పార్లమెంటు నియోజకవర్గం అని పేర్కొన్నారు. ఐదు సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో వైఫల్యం చెందామని బూర నర్సయ్య గౌడ్ తెలిపారని వివరించారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ప్రజలు బీజేపీని తిరస్కరిస్తున్నారని తెలిపారు. బీజేపీ ఆటలు సాగవని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ ప్రజా ఉద్యమాలు వారి పాత్ర ఏందని ప్రశ్నించారు. కేవలం డబ్బులు ఉండడమే వారికి అర్హత అని ఎద్దేవా చేశారు .ప్రజా సమస్యల పరిష్కారం కోసం లాఠీ దెబ్బలు తిన్నామని అనేక పోరాటాలు చేసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసినట్టు తెలిపారు . సీపీఐ(ఎం)కు ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. బీబీనగర్ మండలంలోని ఎయిమ్స్ వైద్యశాలలో 48 విభాగాలు ఉండగా 24 విభాగాలు మాత్రమే పనిచేస్తున్నాయని ఇది బీజేపీ చేతకానితనం కాదా అది ప్రశ్నించారు. సీపీఐ(ఎం)ను గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు.

దేశ భవిష్యత్తు ప్రజల భవిష్యత్తు రాష్ట్రకార్యదర్శివర్గసభ్యులు జూలకంటి రంగారెడ్డి



దేశ భవిష్యత్తు, ప్రజల భవిష్యత్తు ఈ ఎన్నికల్లో ప్రాముఖ్యత దాగి ఉందని ప్రజలు ఓటును సద్వినియోగం చేసుకొని సీపీఐ(ఎం) గెలిపించాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గాసభ్యులు జూలకంటి రంగారెడ్డి విజ్ఞప్తి చేశారు. పోరాటాల చరిత్ర ఉన్న ఈ ప్రాంతం పేదలకు లక్షలాది ఎకరాలు పంపిణీ చేసిందన్నారు. వెట్టిచాకిరి విముక్తి సంఘాల ఏర్పాటు చేసిందన్నారు. కమ్యూనిస్టు పార్టీకి ప్రజలు కలిసి రావాలని కోరారు. కమ్యూనిస్టు పార్టీ ఉన్నతమైన ఆశయాలతో వీర తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల ఆశయ సాధన కోసం సీపీఐ(ఎం) పనిచేస్తుందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పాత్ర ఈ పోరాటాల్లో లేదని పేర్కొన్నారు. కనీసం ప్రజల కోసం చేసే పోరాటాల్లో కూడా వారు లేరని తెలిపారు. మతము కులము ప్రాంతం అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేసేవారని విమర్శించారు. ప్రజలు తలుచుకుంటే ఈ పోరాటాల గడ్డలో పెట్టుబడి దార్ల చేతుల్లో బందీ అయిన పార్టీలకు బుద్ధి చెప్పడం సాధ్యమేనని తెలిపారు. నాటి మొట్టమొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కంటే ఈ ప్రాంతం నుండి పోటీ చేసిన రావి నారాయణరెడ్డి కే అత్యధిక ఓట్లు వచ్చాయని తెలిపారు. ఆ కమ్యూనిస్టు యోధుని బాటలో నడుస్తున్న ఎండి.జహంగీర్‌ను అదే విధంగా ఆదరించి ఓట్లు వేయాలని కోరారు.

రాజ్యాంగాన్ని మారుస్తానంటే ఊరుకునేది లేదు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి



రాజ్యాంగం మారుస్తానంటే ప్రజలు ఊరుకునేది లేదని స్పష్టంగా చెబుతున్నారని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి తెలిపారు రాజ్యాంగ పరిరక్షణ కోసం సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌కు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. తెలంగాణ పోరాట వారసత్వాన్ని పునికి పంచుకున్న ఎండి.జహంగీర్ మూసి కాల్వ పక్షాన యాదాద్రి భువనగిరి జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పాదయాత్రలు చేశారన్నారు. ఇండ్లు ఇండ్ల స్థలాలు విద్యుత్ చార్జీలు ఇతర సమస్యలు కమ్యూనిస్టులు పోరాట ఫలితంగానే తగ్గాయని సీపీఐ(ఎం) అభ్యర్థి తరపున ప్రచారం చేస్తుంటే ప్రజలు చెబుతూ ఆదరిస్తున్నారని తెలిపారు. సభలో నల్గొండ జిల్లా, సూర్యాపేట, రంగారెడ్డి ,జనగామ, సిద్దిపేట జిల్లాల కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, మల్లు నాగార్జున రెడ్డి, కడిగళ్ల భాస్కర్, మోకు కనకారెడ్డి, ఆముదాల మల్లారెడ్డి, పీఎన్ఎం రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు కట్టనర్సింహ, ఆనంద్ పాల్గొన్నారు.



















సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి.జహంగర్ నామినేషన్ దృశ్యాలు









నవతెలంగాణ
నమ్మగ్గ తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | ఏప్రిల్ 20, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-మర్రిగూడ



మండలంలోని సరంపేట గ్రామ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వర్కల వెంకటేష్ తో పాటు ఆయన ముఖ్య అనుచరులు సుమారు 90 మంది ఆ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరారు.శుక్రవారం మునుగోడు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి క్యాంప్ ఆఫీసులో జడ్పిటిసి పాశం సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు.

పాఠశాలకు కుర్చీలు, టీపాయ బహూకరణ

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని ఎన్నారం గ్రామ ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన నల్ల మాసిరెడ్డి, కృష్ణారెడ్డి గార్ల జ్ఞాపకార్థం వారి కుమారులు నల్ల నరేందర్ రెడ్డి 15 కుర్చీలను, ఒక టీపాయను, అంగన్వాడికి ఐదు కుర్చీలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రాజగోపాల్ కు బహుకరించారు. ఏదో ఒక సందర్భాన్ని పురస్కరించుకొని గ్రామంలోని పాఠశాలలను బలోపేతం చేయడానికి విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండే వస్తువులను అందజేయడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రాజగోపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాసి రెడ్డి ఉమాదేవి, కొడుకు- కోడలు: నరేందర్ రెడ్డి - చైతన్య, కోరేటి జ్యోతి వెంకటరమణా రెడ్డి, విశాల్ రెడ్డి, బిట్టు, కోరేటి మాధవరెడ్డి- వనజ, హైమా, మూసోజు మహేశ్వర చారి, లగ్గాల స్వామి, గన్నెబోయిన మధు, బండమీది సుధాకర్, అంబాల విజయ్, జెల్ల మహేష్, రాధారపు జంగమ్మ, ఉపాధ్యాయ బృందం, అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల కుటుంబాలకు ఆర్థికభరోసా

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య

నవతెలంగాణ-సూర్యాపేట

టీఎస్‌యూటీఎఫ్ ఉద్యమంలో పనిచేస్తూ సంఘం బలోపేతానికి కృషిచేసి సర్వీసులో ఉండగానే అకాల మరణం చెందిన ఉపాధ్యాయుల కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పించడానికి కుటుంబ సంక్షేమనిధి పథకాన్ని ప్రవేశపెట్టినట్టు టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే.జంగయ్య అన్నారు.ఇటీవల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుడకుడలో గణిత ఉపాధ్యాయులుగా పనిచేస్తూ అనారోగ్య కారణంగా మరణించిన కొండగూడూరు ఉప్పలాచారి కుటుంబసభ్యులకు టీఎస్‌యూటీఎఫ్ కుటుంబ సంక్షేమనిధి నుండి రూ.6లక్షల చెక్కును ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీఎస్‌యూటీఎఫ్ ఒకవైపు ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకు, బలోపేతానికి ,ఉపాధ్యాయ సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.జిల్లా అధ్యక్షులు ఎస్.సోమయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్.రాములు, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కోశాధికారి జి.నాగమణి, ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్,రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు జె.యాకయ్య,ఉపాధ్యక్షులు పి.శ్రీనివాస్‌రెడ్డి,కె.అరుణభారతి, కోశాధికారి జి.వెంకటయ్య,ఎఫ్‌డబ్ల్యూఎఫ్ నల్లగొండ కన్వీనర్ జి.నర్సింహ, సూర్యాపేట కన్వీనర్ బి.పాపిరెడ్డి, జిల్లా కార్యదర్శి బి.ఆడం,ఉప్పలాచారి సతీమణి సరిత, గురుకుల పాఠశాలల కన్వీనర్ భరత్, ఆర్.శ్రీను, డి.శ్రీనివాస్‌చారి, వివిధ మండలాల బాధ్యులు బి.రమేశ్,ఎస్.సైదా, వై.లింగయ్య అల్లి నాగయ్య, ఎం.యాదయ్య,ఎస్.అంజయ్య, డి.వరలక్ష్మి ,శంకర్,కర్నాకర్, గంగరాజు, బి.శ్రీను, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



పిల్లల పౌష్టికాహారానికి ఉత్తమ ఆలయాలు

నవతెలంగాణ-రామన్నపేట

చిన్నారుల ఎదుగుదలకు, ఆరోగ్యానికి పౌష్టికాహారాన్ని అందించడంతోపాటు మానసిక వికాసాన్ని కలిగించే ఉత్తమ అద్భుతమైన కేంద్రాలు అంగన్వాడి కేంద్రాలని జనంపల్లి అంగన్వాడి టీచర్ జి లక్ష్మి తెలిపారు. శుక్రవారం మండలంలోని జనంపల్లి గ్రామంలోని అంగన్వాడి 1, 2 కేంద్రాలలో అంగన్వాడి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జి లక్ష్మి బాల్యంలో చిన్నారులకు అందజేయాల్సిన పౌష్టికాహారం గురించి చిన్నారుల తల్లిదండ్రులకు సమగ్రంగా వివరించారు. విద్యార్థులకు ప్రీస్కూల్, అసైన్మెంట్ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని ఆమె కోరారు. అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు సందీప్, వసంత, ఆయాలు సత్తమ్మ స్వప్న, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకేంద్రం పరిశీలన

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం గౌరాయిపల్లి శుక్రవారం, కొనుగోలు కేంద్రాన్ని డీఆర్డీఓ కృష్ణన్ సందర్శించారు. ఆయన మాట్లాడుతూ రైతులు కేంద్రంలోనే ధాన్యం అమ్ముకోవాలని కనీస మద్దతు ధర అందరికీ అందాలనే ఉద్దేశంతో గ్రామంలోనే ధాన్యం కొనుగోలు సెంటర్ ఏర్పాటు చేశాము అని, తక్కువ ధరకు దళారులకు అమ్ముకొని మోసపోవద్దని, రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని అన్నారు. అలాగే వ్యవసాయ అధికారికి ఎఫ్ ఏ క్యూ పాటించే విధంగా రైతులకు తెలియజేయాలని కల్లాల్లోనే ఆరబెట్టుకొని తాలూ చెత్త మట్టి వంటి పదార్థాలు లేకుండా తూర్పాలు పట్టి ఉన్న ధాన్యానికి టోకెన్ ఇవ్వవలసిందిగా సూచించారు. కేంద్రం వారు వచ్చిన కుప్పలను వచ్చినట్లే వెంటనే వరుస క్రమంలో రైతుల పేర్లు నమోదు చేసుకుని అదే క్రమంలో వ్యవసాయ అధికారి ద్వారా పరీక్ష చేయించి సీరియల్ తప్పకుండా కొనుగోలు చేయాలని తెలియజేశారు.



ధాన్యం కొనుగోలులో జాప్యాన్ని నిరసిస్తూ రాస్తారోకో

నవతెలంగాణ-ఆలేరుటౌన్



మన్యం కొనుగోలులో పీఏసీఎస్ అధికారుల జాప్యం తగదని నిరసిస్తూ ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఆలేరు సిద్దిపేట జాతీయ రహదారిపై శుక్రవారం రైతులు రాస్తారోకో నిర్వహించారు. కొలనుపాక పిఏసిఎస్ సెంటర్ వద్ద లారీలు రాక నిలిచిపోయిన ధాన్యం ధర్నా చేసిన రైతులు పనులన్నీ వదిలిపెట్టుకొని ధాన్యం ఎప్పుడు కాంట అయితదని నాలుగు రోజుల నుంచి ఎదురుచూస్తున్నారు, కేవలం లారీలు రాక తయారైన ధాన్యం చుట్టుపక్కల గ్రామాలలో వర్షం పడుతుండటంతో రైతులు తీవ్ర మనో వేదనకు గురవుతున్నామని చెప్పారు. అధికారులు పట్టించుకోని ఇంత పెద్ద మేజర్ గ్రామపంచాయతీ అయినా కొలనుపాకకు లారీలు పంపించే ఏర్పాటు చేయలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులందరూ కలిసి పెద్ద ఎత్తున ప్రసన్న కార్యక్రమాలు చేపడతామని అధికారులని హెచ్చరించారు.

'ఎన్సీసీని విద్యార్థులు వినియోగించుకోవాలి'

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఎన్సీసీతో విద్యా, ఉద్యోగాలలో రిజర్వే షన్ ఉంటుందని, విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యామసుందరి, ఎన్ సి స్ అధికారి దూడల వెంకటేష్ అన్నారు. ఆలేరు పట్టణంలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2 సంవత్సరాల ఎన్సిసి కోర్సు విజయవంతంగా పూర్తి చేసిన వారికి ఏ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థు లకు ఈ రెండు సంవత్సరాల కాలంలో డ్రీల్, ఆయుధాల వినియోగం, మ్యాప్లోడింగ్, అంశాల తోపాటు శారీరక, మానసిక వికాసం, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, జీవన నైపుణ్యాలు పెంపొం దించమన్నారు. వెపన్ ట్రెనింగ్, పర్సనాలిటీ డెవలప్మెంట్, ఫైరింగ్, మ్యాప్ రీడింగ్ తదితర విభాగాలలో శిక్షణ పొంది ఉత్తీర్ణత అయిన వారికి ఈ సర్టిఫికెట్లు అంద జేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ ఎన్సిసి సర్టిఫికెట్లు విద్యార్థులకు ఎంతో ఉవ యెాగవడతాయని, భవిష్యత్తు జీవితంలో విద్యా ఉద్యోగ అవకాశాలలో ఎంతో తోడ్పడతాయని, అన్నింటికీ మించి క్రమశిక్షణాయుత జీవితం అలవడుతుందని అన్నారు.ఈ ఎన్సిసి ద్వారా యువత దేశభక్తి గల పౌరులుగా తయారవుతున్నాయని తెలిపారు. ఈ కోర్సు పూర్తి చేసి ఉత్తీర్ణత సాధించి సర్టిఫికెట్లు పొందిన పాఠశాల క్యాడెట్ లను ఆర్మీ అధికారి హవల్దార్ ఉమేష్ పాస్టే... ఉపాధ్యాయులు మంద సోమరాజు, హరినాథ్ రెడ్డి, యోగేశ్వర్ రావు, మురళి, శేఖర్, సాంబశివ, కాజా అలీ, నవీన్, రవి,వేణు, కవిత, లక్ష్మమ్మ, విజయలక్ష్మి స్వర్ణలత, మీరా, సిఆర్పి తిరుపతి తదితరులు అభినందించారు. అలాగే సర్టిఫికెట్లు అందుకున్న వారిలో క్యాడెట్లు గట్టు నిఖిల్, తాడెం శివకార్తీక్, శ్రుతి, అఖిల, ప్రీతి, దీక్షితా, సీనియర్ కమ్మంపల్లి శ్రీజశ్విని తదితరులు ఉన్నారు.



సైబర్‌నేరాలను అరికట్టే శక్తి సామర్థ్యాలను పెంపొందించుకోవాలి

- అవగాహనా కార్యక్రమంలో వక్తలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సైబర్‌నేరాలను అరికట్టే శక్తి సామర్థ్యాలను యువత పెంపొందించుకోవాలని అవగాహనా కార్యక్రమంలో వక్తలు. పేర్కొన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం , హంట్ మెట్రిక్స్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం' సైబర్ నేరాలు - సవాళ్లు " అంశంపై విద్యార్థులు , అధ్యాపకులకు అవగాహనాకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిస్టర్ ఆచార్య అల్వాల రవి, ఓ ఎస్ డి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి సోషల్ మీడియా దుష్ప్రభావాలపై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. హంట్ మెట్రిక్స్ మేనేజింగ్ డైరెక్టర్ అయూబ్ షేక్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏటా 10.5 ట్రిలియన్ డాలర్లు సైబర్ నేరాల కారణంగా నష్ట పోతున్నట్లు, ఒక్క హైదరాబాదు నగరంలోనే సుమారు రూ.600 కోట్లు నష్ట పోతున్నట్లు తెలిపారు. యువత సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండడంతో పాటు అందుబాటులో ఉన్న శిక్షణ సంస్థల్లో సుశిక్షులైతే ఉపాధికి సైతం కొదవుండదని అన్నారు. సైబర్ నేరాలు అరికట్టడంలో రాబోవు రోజుల్లో పెద్ద ఎత్తున అవకాశాలు లభిస్తాయని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా అనేక విశ్వవిద్యాలయాలు కళాశాలలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకొని స్వల్పకాలిక కోర్సులను తమ సంస్థ ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డా రామచందర్, డా. వై ప్రశాంతి, డా ప్రేమ్ సాగర్, ఆచార్య రేఖ డా మద్దిలేటి, డా పండరయ్య, డా లక్ష్మల్ల మధు, తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



'నీటిని పొదుపుగా వాడుకోవాలి'

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ నీటి వాడకాన్ని పొదుపుగా ఉపయోగించుకోవాలని ఎంపీడీవో ఉమేష్ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అరుణ్ కుమార్ కార్యాలయ పర్యవేక్షకులు ప్రదీప్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 29 గ్రామపంచాయతీలో 52 ఆవాసాల గ్రామాలతో 14, 718 గృహాలకు నీటి సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు .2024 సంవత్సరానికి అంచనా జనాభా 66 వేల 786 మంది ఉన్నారని, వారి కసం 6 వేల 678 కిలో లి టర్ల నీటిని సరఫరా జరుగుతుందన్నారు. మండల వ్యాప్తంగా 85 ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు నిర్మాణం జరిగి ఉన్నాయని. ఇంట్రా పథకం ద్వారా 186 కిలోమీటర్లు నీరు సరపరా జరుగుతుందన్నారు. మండలంలో 155 గ్రామపంచాయతీ బోరు మోటార్ల ద్వారా నీటి సరఫరా జరుగుతుందని , వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి ఎందది లేకుండా అధిగమించేందుకుగాను 43 వ్యవసాయ బోరు మోటార్లను అద్దెకు తీసుకున్నట్లు పేర్కొన్నారు.ప్రతిఒక్కరూ నీటి ఆవశ్యకతను గుర్తించి నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

వ్యయఖర్చుల లెక్కలు పకడ్బందీగా ఉండాలి

- భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు సాయన్‌దేబర్మ

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో వ్యయ పరిశీలన పకడ్బందీగా చేపట్టాలని 14- భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు సాయన్ దెబర్మ సూచించారు.శుక్రవారం సూర్యాపేట కలెక్టరేట్ సమావేశ మందిరంలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని తుంగతుర్తి, నకిరేకల్ అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలోని విధులు నిర్వహిస్తున్న ఎఫ్ఎస్‌టీ, ఎస్-ఎస్‌టీ,జీఎస్‌టీ,వీఏటీ,జీఎస్‌టీ, సహాయ వ్యయ పరిశీలకులతో నిర్వహించిన సమావేశంలో జిల్లాలో కలెక్టర్ ఎస్.వెంకట్రావు, ఎస్పీ రాహుల్‌హెగ్డేలతో కలిసి మాట్లా డారు.ఎన్నికలలో అకౌంటింగ్ విధానం, సీజర్, జీఎస్‌టీ,ఎక్సైజ్ కేసులు ఎక్కువగా నమోదు చేయాలని సూచించారు.సరిహద్దు చెక్‌పోస్ట్ లలో నియమించిన బృందాలు నిరంతరం నిఘా ఉంచి ప్రతివాహనాన్ని తనిఖీ చేపట్టాలని సూచించారు.పెయిడ్ ఐటమ్స్‌కు రేట్‌కార్డు ప్రకారం ఖర్చు వ్యయాన్ని అభ్యర్థి ఖాతాలో జమ చేయాలని, ప్రకటనలకు ముందస్తు అనుమతులు తీసుకోవాలని, లేనిపక్షంలో ఖర్చు వ్యయాన్ని జమ చేయాలని సూచించారు.తదుపరి కలెక్టర్ ఎస్.వెంకట్రావు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలో గల 213 పోలింగ్ కేంద్రాలలో 2,59,096 మంది ఓటర్లు భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఉన్నారన్నారు. సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గం లో గల ఆరు మండలాలో 31 సమస్యాత్మక ప్రాంతాలలో 39 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వివరించారు. తుంగతుర్తి నియోజకవర్గంలో సర్వీస్ ఓటర్లు 139, ఎన్ఆర్ఐ ఓటర్లు 8,వికలాంగుల ఓటర్లు 3797 మంది ఉన్నారని వివరించారు.తుంగతుర్తి నియోజకవర్గంలో నియమించిన బృందాలు తనిఖీలు చేపట్టి నగదు, బంగారం, ఇతర వస్తువులు సీజ్ చేస్తున్నట్లు వివరించారు.ఎస్పీ రాహుల్‌హెగ్డే మాట్లాడుతూ తుంగతుర్తి పరిధిలో మూడు చెక్‌పోస్టులు ఉన్నాయన్నారు.22 రూట్స్‌గా విభజించి గట్టి నిఘా పెంచామని, ఇప్పటివరకు 25 లక్షల రూపాయలు అలాగే 31 లక్ష రూపాయల విలువ గల లిక్కర్ 663 లీటర్లు సీజ్ చేశామన్నారు.సమస్యాత్మక ప్రాంతాలలో గట్టి నిఘా పెంచామని, అలాగే రెండు కేంద్ర బలగాలు నిరంతరం తనిఖీలు చేస్తున్నారని తెలిపారు.ఈ సందర్భంగా నకిరేకల్ ఏఆర్ఓ పూర్ణచందర్‌రావు మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని నకిరేకల్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో అన్ని బృందాలు నిరంతరం పనిచేస్తున్నాయన్నారు.సమస్యాత్మక ప్రాంతాలపై గట్టినిఘా ఉంచామని, ఎన్నికల సిబ్బందికి, అధికారులకు ఫారం 12 డీ అందజేశామని తెలిపారు.కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్, డిజిటల్ బ్యాంకింగ్ ట్రాన్సక్షన్స్ సెంటర్, ఎలక్షన్ ఇంటిగ్రెటెడ్ కంట్రోల్ రూమ్ లను కలెక్టర్‌తో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీహెచ్.ప్రియాంక, బీఎస్.లత, ట్రైనీ ఐపీఎస్ రాజేష్‌మీనా, అదనపు ఎస్పీ నాగేశ్వరావు, ఎల్‌డీ ఎం బాపూజీ,ఎంసీసీ నోడల్ ఆఫీసర్ సతీష్‌కుమార్, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ నోడల్ ఆఫీసర్ పద్మతహసీల్దార్లు, బ్యాంక్ అధికారులు, పోస్టల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



'రవీందర్‌రెడ్డి సేవలు మరువలేనివి'

నవతెలంగాణ-భువనగిరిటౌన్



ఎల్ఐసీ ఏజెంట్ల సమాఖ్య కోసం, బ్రాంచిస్థాయి నుండి ఆలిండియా స్థాయి వరకు ఏజెంట్ల సమస్యలపై రవీందర్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివని లియాపి భువనగిరి అధ్యక్షులు కరకాల సుదర్శన్ అన్నారు. శుక్రవారం జనగామ రవీందర్ రెడ్డి తృతీయ వర్ధంతి కార్యక్రమం స్థానిక ఎల్ఐసి ఆఫీసులో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తిగత ప్రయోజనాలు చూడకుండా కుటుంబాన్ని సైతం పట్టించుకోకుండా ఏజెంట్ల అభివృద్ధి, లియాఫి పటిష్టత కోసం కృషి చేశారని వారు తెలిపారు. అనంతరం ఏరియా హాస్పిటల్ లో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జోనల్ నాయకులు అన్నం వీరారెడ్డి బ్రాంచి సెక్రెటరీ గుగులోత్ వెంకన్న యూనియన్ డివిజన్ నాయకులు గద్దె నరసింహ, అబ్బగాని వెంకట్ ఎదునూరు మల్లేశం, పెంట చంద్రమౌళి బ్రాంచ్ మేనేజర్ సత్తయ్య అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ నాగేశ్వరరావు గార్లతో బ్రాంచ్ డెవలప్మెంట్ ఆఫీసర్లు మరియు లియాఫి నాయకులు అన్నం చంద్రకళా, లింగారెడ్డి, బత్తి సుబ్బారెడ్డి, జంగారెడ్డి, జి రామచందర్ సామర్థపు లక్ష్మయ్య దొమ్మాడి రాందర్ పాల్గొన్నారు.

'ఇంటిపన్ను చెల్లించండి'

నవతెలంగాణ-భువనగిరిటౌన్

భువనగిరి పట్టణగృహ, వ్యాపార, వాణిజ్య యాజమాన్యాలు రాష్ట్ర ప్రభుత్వము 2024-2025 ఆర్థిక సంవత్సరం ఇంటిపన్ను ఈ నెల వెంటనే చెల్లించిన వారికీ పన్నుపై 5శాతం మినహాయింపు ఉంటుందని తెలిపారు. పట్టణ ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సంబంధిత బిల్ కలెక్టర్లకు ,కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో పన్ను చెల్లించి రశీదు పొందాలని భువనగిరి పురపాలక సంఘ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.



ప్రజా గొంతుక వస్కుల మట్టయ్యను ఎంపీగా గెలిపించండి

- ఎంసీపీఐయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదగోని రవి

నవతెలంగాణ-మిర్యాలగూడ

నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్న ప్రజల మధ్య ఉంటూ ప్రశ్నించే ప్రజాగొంతుక నల్లగొండ పార్లమెంటు బిఎల్ఎఫ్ బలపరిచిన ఎంసీపీఐయూ అభ్యర్థి వస్కుల మట్టయ్య ను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాధగోని రవి పిలుపునిచ్చారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణ హనుమాన్ పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి రాజీవ్ చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి పార్లమెంట్ అభ్యర్థి వస్కుల మట్టయ్య నామినేషన్ కార్యక్రమానికి భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ వస్కుల మట్టయ్య గత 35 సంవత్సరాలుగా కమ్యూనిస్టు పార్టీలో పని చేస్తూ ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ అనేక ఉద్యమాలు పాదయాత్రలు నిర్వహించిన ప్రజానాయకుడు మట్టయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న పార్టీ సూర్యాపేట జిల్లా కార్యదర్శి ఎస్ కె నజీర్ నల్లగొండ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శి ఏపూరి సోమన్న నాగార్జున సాగర్ డివిజన్ కార్యదర్శి పోతుగంటి కాశి కిరణ్ భరత్ విశాలాంధ్ర అనిల్ చంద్రకళ ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.

21న భువనగిరిలో సీఎం రేవంత్ రెడ్డి రోడ్ షో

- విజయవంతం చెయ్యాలని ఎమ్మెల్యే కుంభం పిలుపు

నవతెలంగాణ-భువనగిరి

ఈనెల 21న భువనగిరిలో నిర్వహించే రోడ్ షోకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నట్లు, రోడ్‌షోను విజయవంతం చేయాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు ఈ ప్రాంత అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రమోద్ కుమార్, పిసిసి ఢిల్లీ గేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ దొనకొండ వనిత పాల్గొన్నారు.

రఘునాథపురంలో ఘనంగా ఏకాదశి నగర సంకీర్తన

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని రఘునాథపురం గ్రామంలో మర్యుకు శ్రీ శ్రీ యతివర భావానంద భారతి స్వామి వారి అనుగ్రహంతో శ్రీ విశ్వనాథ గురుదేవుల ఆశీస్సులతో శ్రీ అదరాసు శ్రీధర శర్మ పర్యవేక్షణలో పాండురంగ ఆశ్రమం కేంద్రంగా శతకోటి హరే రామ నామ జప యజ్ఞం పురస్కరించుకొని గ్రామ గ్రామానికి జరుగుతున్న ఏకాదశి నగర సంకీర్తనలు భాగంగా రఘునాథపురం భగవత్ సేవా సమాజం శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రియ భగవత్ భక్తులందరూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు అత్యంత వైభవంగా హరేరామ నామ నగర సంకీర్తన చేయడం జరిగినది భగవద్ భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని అద్భుతంగా హరే రామ నామ నగర సంకీర్తన నిర్వహించి భగవన్నామం ప్రచారం గావించడం జరిగినది .ఈ కార్యక్రమంలో చిలక లక్ష్మీనారాయణ దంపతులు, వల్లకటి బాబురావు ,సామల భాస్కర్ , బొద్దుల వెంకటేశం బింగి శివరాజ్ , కటకం సంతోష్, చేన్న బాల సిద్ధులు, కటకం శ్రీనివాస్, బెజగం ఆత్మలింగం ,బిజ్జాల ఈశ్వర్ ,ఉప్పల రమేష్, చెట్లపల్లి శ్రీధర్ ,దుడుక బాలాజీ, బింగి అశోక్, రేగొండ వెంకటేశం, బూరేల శ్రీనివాస్ చిప్ప సుదర్శన్ మహేశ్వరం చంద్రమౌళి, బిజ్జాల నరసింహులు, బొమ్మ వెంకటేశం, బల్ల వివేక్, కొండ సురేష్ ,బొడ్డు పాండరి, బల్ల నాగభూషణం, ఆడెపు శివ, చేన్న నరసింహులు, లోక శ్రీనివాస్, సామల రమేష్, భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ రామ పట్టాభిషేకం

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

భూదాన్ పోచంపల్లి భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామ పట్టాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉత్సవ విగ్రహాలకు పట్టు వస్త్రాలను ధరించి పట్టాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు కడవేరు వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు భారత వాసుదేవ్, దేవాలయ ఉపాధ్యక్షుడు భోగ విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సీత కృష్ణ, సహాయ కార్యదర్శి మునునూరి యాదగిరి, కోశాధికారి దోర్నాల కరుణాకర్, ధర్మకర్తలు మిరియాల వెంకటేష్, రవ్వ లక్ష్మణ్, సకినాల జయమ్మ వలం దాస్ శోభ పాల్గొన్నారు.

మినీ స్టేడియాన్ని కట్టారు.. వినియోగంలోకి తేవడం మరిచారు

- అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మినీ స్టేడియం

నవతెలంగాణ-తుంగతుర్తి



ప్రభుత్వం గ్రామీణ, పట్టణప్రాంతాల్లో నైపుణ్యం గల క్రీడాకారులను వెలికితీసేందుకు ప్రతిఏడాది మండల,జిల్లా,రాష్ట్ర స్థాయిలో క్రీడా పోటీలను నిర్వహిస్తుంది.ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులకు అవార్డులు,ప్రశంసాపత్రాలు అందజేస్తుంది. ప్రభుత్వం ఉత్తమ క్రీడాకారులుగా తయారు చేసేందుకు ప్రోత్సాహం అందిస్తున్నామని చెబుతున్నా క్షేత్రస్థాయిలో సాధన చేసేందుకు సరైన క్రీడా మైదానాలు,కోర్టులను, సమకూర్చడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారనేది జగమెరిగిన సత్యం.తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో మినీస్టేడియం 2015లో దాదాపు 67 లక్షల రూపాయలతో జిల్లా క్రీడాసాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్మించారు.దాదాపు పదేండ్లవుతున్నా నేటి వరకు ఎలాంటి క్రీడా పరికరాలు,ఇతర సౌకర్యాలు కల్పించకుండా నిర్లక్ష్యంగా వదిలేశారు.స్టేడియానికి కాపలాదారుడు లేకపోవడంతో భవనం డోర్లు, కిటికీలు,అద్దాలు,ముఖద్వారం ఫర్నిచర్‌ను ఆకతాయిలు ధ్వంసం చేశారు.క్రీడాకారులకు అందుబాటులోకి రాకముందే రంగు కోల్పోతూ స్టేడియం దెబ్బతిని కళావిహీనంగా మారింది.ప్రభుత్వం పట్టణాల్లో వార్డుకొక,గ్రామీణప్రాంతాల్లో ఊరుకు ఒక క్రీడాప్రాంగణాలను నామమాత్రంగా ఏర్పాటు చేయించినా వాటిలో శిక్షణ ఇచ్చేవారు లేకపోవడంతో ఉపయోగంలో లేకుండాపోతున్నాయి.వెంటనే క్రీడాసంబంధిత అధికారులు స్పందించి,క్రీడాసామగ్రిని సమకూర్చి,కోచ్‌లను ఏర్పాటుచేసి మినీస్టేడియాన్ని వినియోగంలోకి తీసుకురావాలని పలువురు క్రీడాకారులు, క్రీడాభిమానులు విన్నవించుకుంటున్నారు.

అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మినీ స్టేడియం

మినీస్టేడియాన్ని వినియోగంలోకి తేకపోవడంతో అసాంఘీక కార్యకలాపాలకు అడ్డగా మారింది.దీనికితోడు కొందరు పశువుల కాపర్లు,పశువుల మేపడం కోసం వాడుకుంటున్నారు.స్టేడియం పరిసరాల్లో ఖాళీ మందు బాటిళ్లు విచ్చలవిడిగా దర్శనమిస్తున్నాయి.సాయంత్రం కాగానే మద్యంప్రియులు స్టేడియం వద్దకు చేరుకొని జల్సా చేసి వెళ్తున్నారు.ఇటీవల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటి నుండి ఐకేపీ కేంద్రంగా వినియోగిస్తున్నారు.

మినీ స్టేడియాన్ని వినియోగంలోకి తేవాలి
ధ్యాన్‌చంద్ అకాడమీ ప్రధాన కార్యదర్శి-ఇస్లావత్ నవీన్

నియోజకవర్గ కేంద్రంలో 2015లో రూ.67 లక్షలతో నిర్మించిన మినీస్టేడియాన్ని వినియోగంలోకి తీసుకురావాలి.తుంగతుర్తి పరిసర ప్రాంతంలోని క్రీడాకారులకు స్టేడియం వినియోగంలోకి వస్తే అనేక మంది క్రీడాకారులకు శిక్షణ ఇచ్చి జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థాయిలో రాణించేందుకు కృషి చేయొచ్చు.

ప్రతి కార్యకర్తా రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలి

నవతెలంగాణ-రామన్నపేట

ప్రతి కాంగ్రెస్ కార్యకర్త శాసనసభ ఎన్నికలలో పనిచేసినట్లుగానే మరింత రెట్టింపు ఉత్సాహంతో ఈ పార్లమెంట్ ఎన్నికలలో పనిచేసే భువనగిరి ఎంపిక చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. అంతకుముందు మండలంలోని జనం పల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన వంగాల రాజు ఇంటికి వెళ్లి రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21న చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నలని ఆయన అన్నారు. శాసనసభకు వచ్చిన మెజార్టీ కంటే అత్యధిక మెజార్టీ ఇవ్వాలన్నారు. శనివారం మండల కేంద్రంలో చామల కిరణ్ కుమార్ రెడ్డి గురించి ఇంటింటి ప్రచారంలో కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ దూలం వెంకటరమణ, నాయకులు గంగుల వెంకట రాజా రెడ్డి, పున్న జగన్మోహన్, మందడి రవీందర్ రెడ్డి, సిరిగిరెడ్డి నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ సమీరుద్దీన్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గాదె శోభారాణి, ఎంపిటిసి మాదూరి జ్యోతి రామచంద్రరావు, పూస బాల నరసింహ, నల్ల వెంకటరెడ్డి, ఎండి నాసర్, ఎండి అక్రమ్, భత్తుల కృష్ణ గౌడ్, అబ్రహం కుమార్, కక్కిరేణి విజయ్, నల్ల శ్రీనివాస్ రెడ్డి, పల్లపు కుమార్, పిట్ట రామ్ రెడ్డి, గర్దాసు సురేష్, గురుకు శివ, గోగు సత్తయ్య, కొండ మల్లేష్, కృష్ణ, బర్ల స్వామి, తదితరులు పాల్గొన్నారు.



యథేచ్ఛగా చెరువు మట్టి తరలింపు

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

మండలపరిధిలోని ముక్కుడు దేవులపల్లి గ్రామంలో పిల్లబోయినకుంటలో యథేచ్ఛగా మట్టి తరలింపు కొనసాగుతుంది.జేసీబీ,ట్రాక్టర్లతో మట్టిని తవ్వి ఇటుకబట్టీలకు,ఇతరులకు అమ్ముకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.పది రోజుల్లో చెరువులోని మట్టిని ఇటుకబట్టీలకు తరలిస్తున్నారని, మండలస్థాయి నుండి జిల్లాస్థాయి వరకు అధికారులకు సమాచారం లేకపోవడంతో జోరుగా మట్టి అక్రమ రవాణా కొనసాగుతుందన్నారు.శుక్రవారం చెరువులో సుమారు పది ట్రాక్టర్లు జేసీబీతో మట్టి తరలిస్తుండగా స్థానికులు అధికారులకు సమాచారమివ్వడంతో మట్టి తరలిస్తున్న వారిపై అధికారులకు సమాచారం ఇచ్చినట్టు తెలిసింది.దీంతో అధికారులు వచ్చే లోగా ట్రాక్టర్లు, జేసీబీ అక్కడి నుండి మాయమయ్యాయి. ఈ తంతు 10రోజులుగా కొనసాగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.ముక్కుడుదేవులపల్లి స్టేజీ వద్ద ఉన్న ఇటుకబట్టి వద్ద చెరువు మట్టి భారీగా ఉన్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

దినేష్ కుమార్‌కు డాక్టరేట్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాకతీయ యూనివర్సిటీలో ఆలేరు మండలంలోని సాయిగూడెం గ్రామానికి చెందిన ముద్దేపాక నరేందర్ ప్రో సిహెచ్ దినేష్ కుమార్, పర్యవేక్షణ లో పొలిటికల్ ఎంపవర్మెంట్ ఆఫ్ దళిత్ ఉమెన్ ఇన్ పంచయత్ రాజ్ ఇన్స్టిట్యూషన్స్ స్టడీ ఇన్ నల్గొండ డిస్ట్రిక్ట్ అనే అంశంపై పరిశోధనకు గాను యూనివర్సిటీ అతనికి గౌరవ డాక్టరేటు ప్రదానం చేసింది. ఈ సందర్భంగా యూనివర్సిటీ అధ్యాపకులు మరియు పరిశోధన విద్యార్థులు అతనికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

మంచం గుర్తుకు ఓటెస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

ఎంపీ అభ్యర్థి పెంట రమేష్

నవతెలంగాణ-రాజాపేట

ప్రజా పార్టీ బలపరిచిన బహుజన్ ముక్తి పార్టీ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి ఇంటర్ రమేష్ ఎన్నికల గుర్తు మంచం గుర్తుకు ఓటు వేయాలని అభివృద్ధి చేసి చూపిస్తామని భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం బీఎంపి అభ్యర్థి పెంట రమేష్ అన్నారు. శుక్రవారం ఇంటింటికి మంచం గుర్తును పరిచయం చేస్తూ పురవీధులలో తిరుగుతూ ఓటరులను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి , కాంగ్రెస్ పాలనలో అగ్రకులాలకే పెద్దపీట వేశారని బీసీ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కులాలను అణిచివేశారని ఆయన అన్నారు.బిజెపీ ప్రభుత్వం 55 శాతం ఉన్న ఓబీసీ , 27శాతం రిజర్వేషన్లు ,10 శాతం ఉన్న అగ్రవర్ణల 10 శాతం రిజర్వేషన్లు కల్పించి. ఓబఇసఇ లకు అన్యాయం వేసిందన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మంచం గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు . ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని చెప్పారు.